# అంతిమ దైవగ్రంథములో

# జ్ఞాన రత్నాలు

K.I.S.S
(Regd.No. : 459/2011)


రచయిత్రి

**షేక్ రిహానా** (27)
B.Tech.

(ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ సభ్యురాలు)

నల్గొండ జిల్లా.



ప్రచురించిన వారు

**ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ**

అనంతపురము జిల్లా.

త్రైత శకము–37 | ప్రథమ ముద్రణ : సం॥ 2015

ప్రతులు : 1000 | వెల : 40/-

# ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ

## ప్రచురణలు

1. అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.
2. అంతిమ దైవగ్రంథములో అర్థాలు-అపార్థాలు.
3. అంతిమ దైవగ్రంథములో జ్ఞాన రత్నాలు.
4. అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు.
5. ఖుర్ఆన్‌లో ఆణిముత్యాలు.
6. జకాత్ (ఆర్థిక సేవ).
7. షరియతా - జ్ఞానమా.
8. ఖుదా - అల్లాహ్.
9. చంద్రుడు-నక్షత్రము.
10. రెక్కల గుఱ్ఱము.

## -: భాగస్వామ్య గ్రంథములు :-

1. పునర్జన్మ రహస్యము.
2. ప్రవక్తలు ఎవరు?
3. కర్మపత్రము.
4. సమాధి.
5. స్వర్గము-నరకము.
6. దేవుని జ్ఞానము కబ్జా అయ్యింది.
7. మూడు గ్రంథములు, ఇద్దరు గురువులు, ఒక బోధకుడు.
8. జీహాద్ అంటే యుద్ధమా?

# గ్రంథములు లభించు చిరునామా

**షేక్ అమీర్ అలీ** (President, K.I.S.S)

కోదాడ, నల్గొండ జిల్లా,

తెలంగాణ రాష్ట్రం.

Cell : 9505768181.

**షేక్ షఫీ** (Vice President, K.I.S.S)

నొలంబూర్, చెన్నై,

తమిళనాడు రాష్ట్రం.

Cell : 09445554354.

**సయ్యద్ షాలమ్ భాషా (తారా)**
(Member of K.I.S.S)

ప్రకాశం వీధి, కుప్పం, చిత్తూరు జిల్లా, ఎ.పి.

Cell : 83746 47763

**యం. అల్లీపీర్** (Member of K.I.S.S)

అమిదాలగొంది (గ్రా), మడకశిరా (మం),
అనంతపురం (జిల్లా), ఎ.పి.

Cell : 89780 58081

# "అంతిమ దైవగ్రంథములో అర్థాలు-అపార్థాలు"

(రచయిత్రి : **షేక్ షమీరా**)

# "ఖుర్‌ఆన్ లో ఆణిముత్యాలు"

(రచయిత్రి : **షేక్ రిహానా**)

# "జకాత్ (ఆర్థిక సేవ)"

(రచయిత్రి : **నజ్మా**)

## గ్రంథములు చదవండి...
## దైవజ్ఞానములో ముందుకు
## వెళ్ళండి...

KHUDA ISLAMIC SPIRITUAL SOCIETY

ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ

(Regd.No. : 459/2011)

# ముఖ్య ఉద్దేశ్యములు

1. పవిత్ర ఖురాన్ గ్రంథములోని ధర్మములను సంరక్షించుట మరియు ప్రచారము చేయుట.

2. పవిత్ర ఖురాన్ గ్రంథములోని దైవజ్ఞానమునకు భంగం కలుగకుండా హిందూ, క్రైస్తవములతో సమన్వయపరుచుట.

3. పవిత్ర ఖురాన్ గ్రంథములోని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త (సం) గారి గౌరవమునకు లోటు లేకుండా చూచుట.

4. పవిత్ర ఖురాన్ గ్రంథములోని వాక్యములకు దేవుని విధానంలోని భావమును విశధీకరించి చెప్పట.

5. పవిత్ర ఖురాన్ గ్రంథములోని పవిత్రతను ఇస్లామ్‌లో మరి ఏ గ్రంథములతో సరిపోల్చకుండా చూచుట.

6. పవిత్ర ఖురాన్ గ్రంథములోని ప్రవక్తకుగానీ, అల్లాహ్‌కుగానీ ఆటంకమును కలుగజేయు అర్థముకాని వాక్యములకు ఎవరూ ఎదురాడని వివరమును తెలుపుట.

7 పవిత్ర ఖురాన్ గ్రంథములోని దైవవాక్యముల తర్వాతనే ముస్లీమ్‌లకు హదీసు గ్రంథములోని వాక్యముల ప్రాధాన్యతయని తెలుపుట.

8. పవిత్ర ఖురాన్ గ్రంథములోని ధర్మము దైవముది, జ్ఞానము ప్రవక్తది, ఆచరణ మనుషులది. అందువలన ఇస్లామ్ మానవులందరికీ ఆచరణ యోగ్యమైనదని తెలుపుట.

9. పవిత్ర ఖురాన్ గ్రంథములోని ధర్మములు ప్రతి మనిషికీ సంబంధించినవనీ, హదీసు గ్రంథములోని వాక్యములు ముస్లీమ్‌లకు మాత్రమే సంబంధించినవనీ తెల్పుట.

10. పవిత్ర ఖురాన్ గ్రంథములోని దైవధర్మములను ముస్లీమ్‌లు మొదట తెలియవలెననీ, తర్వాత హదీసు సాంప్రదాయములను తెలియవలెననీ తెల్పుట.

11. పవిత్ర ఖురాన్ గ్రంథములోని దైవదూత యొక్క వాణిని ప్రవక్త శ్రీ ముహమ్మద్ గారు (సం) తెలియజేసినదనీ, ప్రవక్త పరమపదించిన తర్వాత 121, 145, 149, 168 సంవత్సరములకు వచ్చిన హదీసు గ్రంథములు ముస్లీమ్ పండితులు తెలియజేసినవనీ, అందువలన ఇస్లామ్‌లో మొదటిస్థానము పవిత్రఖురాన్ గ్రంథముదనీ తెల్పుట.

12. పవిత్ర ఖురాన్ గ్రంథములోని దైవధర్మములను తెలిస్తే శాశ్వితమైన పరలోకమునకూ, హదీసు గ్రంథములోని సాంప్రదాయములను తెలిస్తే స్వర్గలోకమునకూ పోవుదురని తెల్పుట.

# అంతిమ దైవగ్రంథములో జ్ఞాన రత్నాలు

## 1. ఖురాను గ్రంథము సమస్త మానవాళికీ సంబంధించినది

81-27 : ఇది సమస్తలోకవాసుల కొరకు హితోపదేశము.

## 2. స్థూలవాక్యములు (ముహ్కమాత్)-సూక్ష్మవాక్యములు (ముతషాబిహాత్) ఖురాను గ్రంథములో కలవు.

3-7 : నీపైన ఈ గ్రంథమును అవతరింపజేసినవాడు దేవుడే. ఇందులో సుస్పష్టమైన స్థూలవాక్యములు (ముహ్కామాత్ విషయములు) ఉన్నాయి. అవి గ్రంథానికి మూలం. మరికొన్ని బహువిధ భావములతో కూడుకొన్న సూక్ష్మ విషయములు (ముతషాబిహాత్ విషయములు) ఉన్నాయి. హృదయములో వక్రత ఉన్నవారు ఇందులోని సూక్ష్మవచనముల వెంటబడి ప్రజలను తప్పుదారి పట్టించుటకు ప్రయత్నిస్తారు. తమ ఉద్దేశ్యములకు సరిపడునట్లు అర్థములను చెపుతారు.

## 3. సూక్ష్మవాక్యముల జ్ఞానము దేవునికే తెలుసు. సూక్ష్మ జ్ఞానమును బుద్ధి, శ్రద్ధగలవారు గ్రహిస్తారు.

3-7 : నిజానికి ముతాషాబిహాత్ (సూక్ష్మవచనముల) వాస్తవ అర్థము దేవునికి తప్ప మరెవరికీ తెలియదు. అయితే జ్ఞానములో పరిపక్వత చెందిన వారు మేము వీటిని నమ్ముచున్నాము. ఇవన్నియూ దేవునివద్ద నుండి వచ్చిన వాక్యములే అంటారు. బుద్ధి, శ్రద్ధ ఉన్నవాడు మాత్రమే దేవుని జ్ఞానమును గ్రహించ గలుగుతాడు.

## 4. దేవుడు ప్రత్యక్షముగా ఎవరితోనూ మాట్లాడడు

42-51 : దేవుడు ఏ మానవునితోనూ ప్రత్యక్షముగా మాట్లాడడు. దేవునితో మాట్లాడడము మనిషికి సాధ్యమయ్యే పనికాదు. దేవుడు తన జ్ఞానమును వాణిద్వారా (వహీ ద్వారా) లేక తెరవెనుక నుంచో మనిషికి చేరవేస్తాడు లేదా

తాను కోరినది తన ఆజ్ఞతో సూచించడానికి తన ప్రతినిధిని పంపుతాడు. ఆయన మహోన్నతుడు, ఎంతో వివేకవంతుడు.

## 5. దేవుడు అవతరిస్తాడు... దేవుడు ఎలా అవతరిస్తాడు

**ప్రశ్న :-** దేవుని జ్ఞానము దేవునికే తెలిసినప్పుడు, ఆయన ఎవరితోనూ ప్రత్యక్షముగా మాట్లాడనప్పుడు మనిషి ఎలా గ్రహించగలుగుతాడు?

**జవాబు :** దైవ ధర్మములకు భంగము కలుగకుండా, ఆయన ధర్మస్థాపన కొరకు మరియు తన భక్తులైన వారికి జ్ఞానము చెప్పు నిమిత్తము మనిషిగా (భగవంతునిగా) భూమిమీదికి వస్తాడు.

### దేవుడు అవతరిస్తాడు...

89-22 : దేవదూతలు బారులు తీరియుండగా దేవుడు అవతరిస్తాడు.

**భగవద్గీత : జ్ఞానయోగము అధ్యాయము, 8 వ శ్లోకము**

*శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చదుష్కృతామ్ ।*
*ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే ॥*

**భావము :-** "ధర్మాచరణ కల్గిన వారిని సంరక్షించుటకు, అధర్మ ఆచరణ కల్గిన వారిని లేకుండాచేయుటకు, ధర్మసంస్థాపన మొనర్చుటకు యుగయుగమందు పుట్టుచుందును."

### దేవుడు ఎలా అవతరిస్తాడు...

89-21: భూమిని ఎడా పెడా దంచి తుత్తునియలుగా చేయడము జరిగినప్పుడు మీ ప్రభువు అవతరిస్తాడు.

**"భూమిని ఎడా పెడా దంచినప్పుడు"** వాక్య అంతరార్థము "దేవుడు భూమి మీద భగవంతునిగా వస్తాడు."

**భగవద్గీత : జ్ఞానయోగము అధ్యాయము, 6 వ శ్లోకము**

*శ్లో॥ అజోపి సన్నవ్యయాత్మా భూతానా మీశ్వరోపిసన్ ,*
*ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మ మాయయా ॥*

<u>భావము:</u> "చావు పుట్టుక లేని వాడనయ్యూ, అఖిల జీవరాసులకు దేవుడనయ్యూ, నా ప్రకృతిని ఉపయోగించుకొని నేను మాయ జన్మను (గుణములతో కూడిన శరీరము గల జన్మను) పొందుచున్నాను".

**6. దేవునికి మాత్రమే తెలిసిన ముతషాబిహాత్ వాక్యముల వివరము మనుషులు ఎప్పడు గ్రహించగలరు.**

<u>3-7 & 89-21 89-22:</u>

దేవుడు భగవంతునిగా ఉన్నప్పుడు మనిషికి అర్థముకాని విషయములను వివరముగా చెప్పును. అప్పుడు ఎవనికైతే బుద్ధి, శ్రద్ధయున్నదో వానికి మాత్రము ఆ విషయములు అర్థమగును, వాడే గ్రహించగల్గును.

**7. దైవ జ్ఞానమునకు అసత్యాలను ఆపాదిస్తే నరకాగ్ని తప్పదు, దేవుడు చూస్తున్నాడు.**

<u>41-40 :</u> మా వాక్యాల విషయములో వక్రవైఖరిని అవలంబించి సత్యాలను అసత్యాలుగా మార్చి చెప్పువారిని మేము చూస్తూనే ఉన్నాము. అగ్నిలో పడవేయ బడేవాడు మేలా? లేక ప్రళయదినాన సురక్షితముగా ప్రశాంత స్థితిలో వచ్చేవాడు మేలా? మీరు ఇష్టమొచ్చింది చేసుకుంటూపోండి, ఆయన మీరు చేసే పనులన్నింటినీ చూస్తూనే ఉన్నాడు.

**8. ఖుర్ఆన్ మాతృగ్రంథములో ఉన్నది**

<u>43-4 :</u> నిశ్చయముగా ఇది మాతృగ్రంథములో ఉన్నది. మావద్ద అది ఎంతో ఉన్నతమైన వివేకముతో నిండిన గ్రంథముగా యున్నది.

**9. ఏసు తనకు పూర్వము వచ్చిన తౌరాత్ గ్రంథమును ధృవీకరించేవాడు. ఏసుకు ఇంజీల్ గ్రంథము ఇవ్వబడినది. ఇంజీల్‌లో సత్యము - మార్గదర్శకము ఉన్నాయి.**

<u>5-46</u>: ఆ ప్రవక్తల తర్వాత మేము మర్యం (మరియమ్మ) కుమారుడు ~~ఈసాను~~ (ఏసు) పంపాము.అతను తనకు పూర్వం వచ్చిన తౌరాతు గ్రంథమును సత్యమని

ధృవీకరించేవాడు. మేము అతనికి ఇంజీలు (బైబిలు) గ్రంథమును ఇచ్చాము. అందులో (బైబిలులో) మార్గదర్శకము, జ్యోతి ఉండేవి. అది తనకు ముందున్న తౌరాతు గ్రంథాన్ని ధృవీకరించేది. అంతేగాక అది దైవభీతి కలవారికి మార్గదర్శినిగా, హితబోధినిగా ఉండేది.

## 10. ఖుర్‌ఆన్ సత్యమైనది మరియు పూర్వపు గ్రంథములను ధృవీకరిస్తుంది.

5-48 : మేము నీ వైపునకు ఈ గ్రంథాన్ని (ఖుర్‌ఆన్ ను) సత్యసమేతముగా అవతరింపజేశాము. ఇది తమకన్నా ముందు వచ్చిన గ్రంథాలను సత్యమని ధృవీకరిస్తుంది. నీ వద్దకు వచ్చిన సత్యమును వీడి వారి మనోవాంఛలను అనుసరించకు.

## 11. తౌరాత్, ఇంజీల్, ఖుర్‌ఆన్ మూడు గ్రంథములు సర్వులకూ ధర్మమార్గములో ఆవశ్యకం

5-68 : ఓ గ్రంథవహులారా! మీరు తౌరాతును, ఇంజీలును (భగవద్గీతను , బైబిలును) మీ ప్రభువు తరపున మీ వద్దకు పంపబడిన దానినీ (ఖుర్‌ఆన్ గ్రంథమును) మీ జీవితాలలో నెలకొల్పువరకు మీరు ఏ ధర్మము పైనా లేనట్లే.

## 12. తౌరాత్ గ్రంథము మార్గదర్శిని, జ్యోతిర్మయి పూర్వము సమస్యల పరిష్కారిణిగా అందరికీ ఆమోదయోగ్యమైనది

5-44 : మేము తౌరాతు గ్రంథమును అవతరింపజేశాము. అందులో మార్గ దర్శకము, జ్యోతీ ఉన్నాయి. ఈ తౌరాతు గ్రంథ ఆధారముగానే ముస్లిములైన ప్రవక్తలు, రబ్బానీలు, ధర్మవేత్తలు యూదుల సమస్యలను పరిష్కరించేవారు.

## 13. తౌరాత్ గ్రంథమును స్వీకరించక ఇతర గ్రంథములను స్వీకరించిన, దేవుని వాక్యములను ధిక్కరించినట్లే.

**62-5 :** తౌరాతు గ్రంథము ప్రకారము ఆచరించాలని ఆదేశించినప్పటికీ, దానికి అనుగుణంగా ఆచరించని వారు ఎన్ని గ్రంథములను అనుసరించినా అటువంటి

వారిని ఎన్నో గ్రంథములను వీపు మీద మోయు గాడిదలాంటి వారని ఉపమానంగా చెప్పవచ్చును. దేవుని వాక్యములను ధిక్కరించిన వారి దృష్టాంతము చాలా చెడ్డది. దుర్మార్గపు జనులకు అల్లాహ్ సన్మార్గమును చూపడు.

### 14. దేవుడు ముగ్గురుగా లేడు. దేవుడొక్కడే (ముగ్గురు దేవుళ్ళు లేరు)

<u>5-73</u> **:** దేవుడు ముగ్గురిగా ఉన్నాడని అన్నవారు ముమ్మాటికీ తిరస్కారానికి పాల్పడినట్లే. వాస్తవానికి దేవుడు ఒక్కడే తప్ప ముగ్గురు లేరు. వారు గనక తమ మాటను మానుకోకపోయినా, వారికి దేవుడు ఒక్కడే అను మాటను తిరస్కరించు వారికీ భాధాకరమైన శిక్ష తప్పకయుంటుంది.

### 15. గ్రంథ జ్ఞానమును (దాచిపెట్టి) మార్చి చెప్పితే శాపాలపాలు అవుతారు

<u>2-159</u> **:** మేము అవతరింపజేసిన నిదర్శనాలను మరియు సన్మార్గమును ప్రజలకొరకు గ్రంథములో విశదపరచిన తర్వాత కూడా వాటిని దాచిపెట్టేవారిని దేవుడు శపిస్తాడు ఇంకా వేరే శపించేవారు కూడా వారిని శపిస్తారు.

### 16. దైవ మార్గములో చంపబడితే వారు మృతులు కారు.

<u>2-154</u> : అల్లాహ్ మార్గములో చంపబడిన వారిని మృతులు అని అనకూడదు. వారు బ్రతికే ఉన్నారు కాని ఆ విషయము మీకు అర్థము కాదు.

**భగవద్గీత : అక్షరపరబ్రహ్మయోగము అధ్యాయము, 23, 24, 25వ శ్లోకములు.**

*23వ.శ్లో॥* *యత్రకాలే త్వనావృత్తి మా వృత్తిం చైవ యోగినః ।*
*ప్రయాతా యాన్తి తం కాలం వక్ష్యామి భరతర్షభ! ॥*

<u>భావము</u> **:** యోగులైన వారు ఏ కాలములో చనిపోతే తిరిగి పుట్టుతారో, ఏ కాలములో చనిపోతే తిరిగి పుట్టరో ఆ కాలమును గురించి చెప్పుతాను విను.

24. శ్లో॥ అగ్నిర్జ్యోతి రహ శుక్లష్షణ్మాసా ఉత్తరాయణమ్ ।
*తత్ర ప్రయాతా గచ్ఛంతి బ్రహ్మబ్రహ్మ విదోజనాః ॥*

<u>భావము</u> : “పగటిపూట సూర్యరశ్మిఉన్న సమయములో, శుక్లపక్షములో, ఉత్తరాయణములో చనిపోయిన యోగి దేవునియందు ఐక్యమైపోయి తిరిగి పుట్టడు”.

*25. శ్లో॥ ధూమోరాత్రి స్తథా కృష్ణషణ్మాసా దక్షిణాయనమ్ ।*
*తత్ర చాంద్రమసం జ్యోతిర్ యోగీప్రాప్యనివర్తతే ॥*

<u>భావము</u>: "మేఘముల నీడ పడినప్పుడు, రాత్రియందునూ, కృష్ణ పక్షమున, దక్షిణాయమున చనిపోయిన యోగి జ్ఞానతేజమును పొంది తిరిగి జన్మించును".

## 17. ఇహము కన్నా పరము శాశ్వతము
## స్త్రీ, పురుషులకు కూడా పరలోక ప్రాప్తి కలదు (మోక్షము)

<u>40-39</u> :- ఈ ప్రాపంచిక జీవిత సౌఖ్యాలు తాత్కాలికమైనవి పరలోకమే శాశ్వతంగా ఉండే నిలయము.

<u>40-40</u> :- ఎవరైనా పాపానికి పాల్పడినా పుణ్య కార్యములు చేసినా దానికి సమాన ఫలమే వారికి లభిస్తుంది. స్త్రీ ఐనా పురుషుడైనా వారు కనుక విశ్వాసి అయి ఉంటే వారు మోక్షములో ప్రవేశిస్తారు. అక్కడ వారికి చెప్పలేనంత ఉపాధి లభిస్తుంది.

<u>40-41</u> :- మేము మిమ్ములను మోక్షము వైపునకు పిలుస్తుంటే మీరు నన్ను నరకాగ్ని వైపుకు పిలుస్తారేమిటీ?

**భగవద్గీత : రాజవిద్యా రాజగుహ్యయోగము అధ్యాయము, 21వ శ్లోకము**

*శ్లో॥ తేతం భుక్త్వా స్వర్గలోకం విశాలం క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి ।*
*ఏవం త్రయీధర్మ మనుప్రపన్నా గతాగతం కామకామా లభన్తే ॥*

<u>భావము</u> : స్వర్గలోకములో సుఖములను అనుభవించిన తర్వాత నరకలోకమునకు వచ్చుచుందురు. ఈ విధముగా మూడు గుణముల కోర్కెలు గలవారికి మూడు గుణ కర్మల వలన అశాశ్వతమైన సుఖములు లభించుచుండును.

## 18. మట్టితో సృష్టించాడు, కర్మ ప్రకారమే మరణములను, జన్మలను ఏర్పరచాడు

<u>6-2</u>:- ఆయన మనుషులను మట్టితో చేసాడు. ఆపైన ఒక గడువును నిర్ధారించాడు. మరో నిర్ణీత గడువు మాత్రము అల్లాహ్ వద్ద మాత్రమే యున్నది. ఐనా మీరు సంశయానికిలోనై ఉన్నారు.

## 19. పునర్జన్మలున్నాయి

7-29 :- "మొదటిసారి మిమ్మల్ని అల్లాహ్ ఎలా పుట్టించాడో, మలిసారి కూడా మీరు అలాగే పుట్టించబడుతారు."

## 20. పునర్జన్మలను తిరస్కరిస్తే కలకాలం నరకప్రాప్తే

13-5:- ఓ ప్రవక్తా! నీవు ఆశ్చర్యపడవలసి ఉంటే, "ఏమిటీ! మరణించి మట్టి అయిపోయిన తర్వాత మళ్ళీ క్రొత్తగా పుట్టించబడతామా?" అన్న వారి మాటలపై ఆశ్చర్యపోవాలి. తమ ప్రభువుపట్ల తిరస్కార వైఖరిని అవలంబించిన వారు వీరే. గొలుసులు వేయబడేది వారి మెడలోనే. నరకములో వీరే కలకాలము ఉంటారు.

## 21. జననము- మరణము - పునర్జన్మ కల్పించేవాడు దేవుడే

22-66 :- మీకు జీవనము ప్రసాదించిన వాడు ఆయనే, మరి ఆయనే మరణమును ఇస్తాడు, మళ్ళీ ఆయనే మిమ్మల్ని తిరిగి బ్రతికిస్తాడు. ఐనా మానవుడు మేలును మరచేవాడే.

## 22. వృద్ధునిగా మరణించినా, శిశువుగా జన్మిస్తావు.

36-68 :- మేము వృద్ధాప్యానికి చేరిన వారిని మళ్ళీ జనన స్థితికి తీసుకుపోతాము. అయినా వాళ్లు అర్థము చేసుకోరేమిటి?

## 23. పునర్జన్మములు, పునర్మరణములు కలవు.

40-11 :- మా ప్రభూ! నీవు మాకు రెండు సార్లు చావు నిచ్చావు. రెండు సార్లు బ్రతుకు నిచ్చావు. ఇప్పుడు మేము మా పాపాలను ఒప్పుకుంటున్నాము, మరి ఇప్పుడు మేము బయటపడే మార్గము ఏదైనా ఉందా? అని విన్నవించుకుంటారు

**భగవద్గీత: సాంఖ్యయోగము అధ్యాయము, 27 వ శ్లోకం**

శ్లో॥ *జాతస్యహి ధ్రువో మృత్యుర్ధ్రువమ్ జన్మ మృతస్యచ ।*
*తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి ॥*

భావము : పుట్టుట ఎప్పటికైనా చచ్చుటకొరకే, చచ్చుట మరి పునర్జన్మము నకే కనుక అనివార్యమైన ఈ సంగతిని గురించి దుఃఖించుట తగదు.

**24. "ధర్మసంస్థాపనకు రక్తపాతమును సృష్టించేవారు వద్దన్నారు" దేవదూతలు.**

2-30 :- "నేను భువిలో ప్రతినిధిని చేయబోతున్నాను'' అని ప్రభువు తన దూతలతో అన్నప్పుడు "భూమిలో కల్లోలాన్ని రేకెత్తించి, రక్తం ప్రవహింపజేసేవాడిని ఎందుకు సృష్టిస్తావు ప్రభూ! నిన్ను స్తుతించడానికి, ప్రశంసించడానికి, నీ పవిత్రతను కొనియాడడానికి మేమున్నాము కదా!'' అని వారన్నారు, దానికి అల్లాహ్ "నాకు తెలిసినవన్నీ మీకు తెలియవు'' అని అన్నాడు.

**25. దేవుడు మనిషిగా అవతరిస్తే సాష్టాంగపడవచ్చు.**

15-29 :- నేను అతన్ని పూర్తిగా తయారు చేసి అతనిలో నా ఆత్మను ఊదినప్పుడు మీరంతా అతని ముందు సాష్టాంగపడండి.

15-30 :- దేవదూతలందరూ సాష్టాంగపడ్డారు.

**26. దేవుడు అవతరిస్తాడు. ఇబ్లీసు మాత్రమే సాష్టాంగపడడు.**

15-31 :- ఇక్కడ ఇబ్లీసు తప్ప సాష్టాంగపడేవారిలో అందరూ సాష్టాంగపడినారు.
15-32 :- "ఓ ఇబ్లీస్! సాష్టాంగపడే వారిలో నీవు ఎందుకు చేరలేదు?'' అని అల్లాహ్ అడిగాడు.
15-33 :- "కుళ్ళి ఎండిన నల్లటి మట్టితో నీవు సృష్టించిన మనిషి ముందు నేను మోకరిల్లను'' అని ఇబ్లీసు తెగేసి చెప్పాడు.

**27. దైవ ధర్మమును వక్రం పట్టించేవాడే ఇబ్లీసు. దైవ దాసుల మీద మాత్రమే ఇబ్లీసు ఆటకట్టు.**

15-39 :- "ఓ ప్రభూ! నీవు నన్ను అపమార్గము పట్టించినందు వల్ల నేను భూమండలములోని మానవులకు పాపాన్ని అందంగా కనిపించేలా చేస్తాను. వారినందరినీ పెడద్రోవ పట్టిస్తాను'' అని ఇబ్లీస్ చెప్పాడు.
15-40 :- అంతేగాక ఇట్లు కూడా అన్నాడు. "నీ ద్వారా ఎన్నుకోబడిన ప్రత్యేక దాసులను తప్ప అందరినీ తప్పు దారి పట్టిస్తాను'' అన్నాడు.

<u>15-41</u> :- అప్పుడు అల్లాహ్ (దేవుడు) ఇలా సెలవిచ్చాడు "నన్ను చేరే రుజుమార్గము ఇదే."

<u>15-42</u> :- నా దాసులపైన నీ అధికారము సాగదు, నీ అధికారము నిన్ను అనుసరించే భ్రష్టులపై సాగుతుంది.

<u>15-43</u>:- అలాంటి వారందరికోసం వాగ్దానము చేయబడిన చోటు నరకము కలదు.

**భగవద్గీత : విజ్ఞానయోగము అధ్యాయము, 14వ శ్లోకం**

*శ్లో॥ దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా ।*
*మామేవ యే ప్రపద్యన్తే మాయా మేతాం తరన్తితే ॥*

<u>భావము</u> : నేను తయారుచేసి యుంచిన నా మాయను దాటుట దుర్లభము. ఎవరితోనూ సాధ్యమయ్యే పని కాదు అయితే ఎవడైతే నన్ను శరణుజొచ్చి యున్నాడో వాడు మాత్రము నా మాయను దాటగలడు.

## 28. అవిశ్వాసులు విశ్వసించరు. ఆయన తన మార్గము వారికి చూపడు.

<u>2-7</u> :- అల్లాహ్ వారి హృదయాలపై, వారి చెవులపై ముద్ర వేశాడు. వారి కళ్ళ పై పొర ఉంది ఇంకా వారికి మహా ఘోరమైన శిక్ష ఉంది.

## 29. సత్యతిరస్కారులు దైవ జ్ఞానం అర్థం చేసుకోలేరు

<u>2-6</u> :- అవిశ్వాసులను నీవు భయపెట్టినా, భయపెట్టకపోయినా ఒకటే. వారు విశ్వసించరు.

<u>2-18</u> :- వారు చెవిటివారు, మూగవారు, గ్రుడ్డివారు ఇకవారు సరైన దారికి మరలిరారు.

<u>2-171</u> :- సత్యతిరస్కారులకు ఉపమానం ఈ విధముగా చెప్పవచ్చును పశువుల కాపరి యొక్క కేకను, అరుపును మాత్రమే వినే పశువులవంటి వారు. అటువంటి వారికి ఆలోచన అన్నమాటే ఉండదు వారు చెవిటి వారు, మూగవారు, గ్రుడ్డివారు. వారు అర్థము చేసుకోరు.

**30. భూమ్యాకాశాలను మరియు సప్తాకాశాలను దేవుడే సృష్టించాడు**

**2-29 :-** దేవుడు మీ కోసము భూమిలో యున్న సమస్త వస్తువులను సృష్టించాడు. తర్వాత ఆకాశము వైపుకు ధ్యాసను మరల్చి తగురీతిలో సప్తాకాశాలను నిర్మించాడు. ఆయన అన్నీ తెలిసినవాడు.

**29-44 :-** అల్లాహ్ ఆకాశాలనూ, భూమినీ సత్యబద్ధముగా సృష్టించాడు.ఆకాశాలను భూమినీ పరమార్ధముతో సృష్టించాడని తెలిసితే, ఇందులో గొప్ప నిదర్శనము దొరుకుతుంది.

**31. అగోచర (ఇంద్రియాతీత) రహస్యాలు అల్లాహ్ కే స్వంతం.**

**6-59 :-** అగోచరాల తాళము చెవులు అల్లాహ్ వద్దనే ఉన్నాయి. అల్లాహ్ కు(దేవునికి) తప్ప ఇతరులెవరికీ వాటి గురించి తెలియదు. భూమిలోనూ సముద్రములోనూ ఉన్న వస్తువులన్నిటి గురించి ఆయనకు తెలుసు. రాలే ఆకు కూడా ఆయనకు తెలియకుండా రాలదు. నేలలోని చీకటిపొరలలో పడే ఏ గింజ అయినా పచ్చిది, ఎండినది ఏది అయినా స్పష్టమైన గ్రంథములో (కర్మపత్రములో) నమోదై ఉన్నది.

**32. సమస్తము తెలిసినవాడు. అందరినీ చూచేవాడు**

**49-18 :-** భూమ్యాకాశాలలో ఉన్న రహస్య విషయములన్నీ అల్లాహ్‌కు బాగా తెలుసు. అంతేగాక మీరు చేసేదంతా ఆయన చూస్తూనే ఉన్నాడు.

**33. దేవుడు ఒక్కడే**

**2-163 :-** మీ అందరి ఆరాధ్య దైవము ఒక్కడే. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవము లేనే లేదు. ఆయన అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడు.

**34. కునుకు, నిద్ర లేనివాడు, సమస్త ఆధారుడు,**
**సమస్త జ్ఞానమునకు అధిపతి. ఆయన సర్వవ్యాపి.**

**2-255 :-** దేవుడు మాత్రమే నిజమైన ఆరాధ్యదైవము. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేనే లేడు. ఆయన సజీవుడు. ఆయన అన్నిటికీ మూలాధారము.

ఆయనకు కునుకుగానీ, నిద్రగానీ రాదు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తము ఆయన ఆధీనములో యున్నది. ఆయన అనుమతి లేకుండా ఆయన సమక్షములో సిఫారసు చేయగలవాడెవడూ లేడు. వారికి ముందూ, వెనుకా ఉన్న సమాచారము మొత్తము ఆయనకు తెలుసు. ఆయన కోరినది తప్ప, ఆయనకున్న జ్ఞానములోని ఏ విషయమూ వారి గ్రాహ్యపరిధిలోకి రాదు. ఆయన కుర్చీ వైశాల్యము భూమి, ఆకాశములను చుట్టిముట్టి ఉంది. భూమ్యాకాశములను రక్షించడానికి ఆయన ఎన్నడూ అలసిపోడు. ఆయన సర్వోన్నతుడు, గొప్పవాడు.

**35. ఆరాధనలకు అర్హుడు దేవుడే అని, జ్ఞానులు, దేవదూతలు, దేవుడు మాత్రమే ఎరుగుదురు . సమస్త ప్రాణుల జుట్టు ఆయన చేతిలో ఉన్నది.**

**3-18 :-** అల్లాహ్ (దేవుడు) తప్ప మరో ఆరాధ్య దైవము లేదని స్వయముగా దేవుడు, దేవుని దూతలు మరియు జ్ఞానసంపన్నులైన వారు సాక్ష్యమిస్తున్నారు. ఆయన సామత్యము సమతూకముతో ఈ విశ్వాన్ని నిలిపియుంచాడు. సర్వాధిక్యుడు వివేచనాశాలి అయిన దేవుడు తప్ప మరొకరెవరూ ఆరాధనకు అర్హులు కారు.

**11-56 :-** నేను కేవలము అల్లాహ్ నే (దేవున్నే) నమ్ముకున్నాను. ఆయన నాకూ ప్రభువే, మీ అందరికీ ప్రభువే. ప్రతి ప్రాణి యొక్క జుట్టు ఆయన చేతిలోనే ఉంది. నిశ్చయముగా నా ప్రభువు నన్ను సన్మార్గమున ఉంచాడు.

**36. దేవుడు కోరిన వారికి దూతల ద్వారా జ్ఞానాన్ని అందిస్తాడు.**

**16-2 :-** "నేను తప్ప వేరే ఆరాధ్య దైవము లేడు, కనుక మీరు నాకు భక్తిగా ఉండండి'' అని ప్రజలను హెచ్చరించడానికి ఆయనే తన దూతలకు వహీని ఇచ్చి, తన ఆదేశానుసారము దాన్ని తన దాసులలో తాను కోరిన వారిపై అవతరింప జేస్తాడు.

2-255 :- "దేవునికి నిద్రరాదు. భూమి, ఆకాశములు ఆయన ఆధీనములో యున్నాయి.''

## 37. ధర్మము విషయములో బలవంతము ఉండరాదు.

2-256 :- ధర్మము విషయములో బలవంతమేమీ లేదు. సన్మార్గము, అపమార్గము నుంచి వేరుపడి పవిత్రముగా నున్నది. కనుక ఎవడైతే అల్లాహ్ (పరమాత్మ) తప్ప వేరితర ఆరాధ్యులను తిరస్కరించి అల్లాహ్‌ను మాత్రము విశ్వసిస్తారో వారు ధృఢమైన కడియాన్ని పట్టుకున్నారు. అది ఎప్పటికీ తెగదు. అల్లాహ్ సర్వము వినేవాడు. సర్వమూ తెలిసినవాడు.

## 38. మానవులు , జిన్నాతులు (దేవతలు) దేవున్ని ఆరాధించుటకే పుట్టబడినారు

51-56 :- మేము జిన్నాతులను, మనుషులను సృష్టించినది వారు నన్ను ఆరాధించటానికి మాత్రమే.

## 39. జిన్నాతులకు (దేవతలకు) కూడా పునర్జన్మ కలదు.

54-7 :- వారు కళ్ళు వంచుకొని తమ గోరీల నుంచి లేచి చెల్లాచెదురైన మిడుతల దండువలె వస్తారు.

## 40. జిన్నాతులకు (దేవతలకు) హెచ్చు, తగ్గు జన్మలు తప్పవు..

56-61 :- మీ స్థానములో మీ వంటి వారిని తీసుకువచ్చి మీరు ఎరుగని అవస్థలో మిమ్మల్ని లేపే శక్తి మాకుంది.

## 41. దేవుడు ఒక్కడే నిరాధారుడు, సంతాన రహితుడు, ఎవరి బిడ్డడూ కాదు, ఆయనకు సాటి లేదు.

112-1,2,3,4 :

1. ఆయన ఒక్కడే దేవుడు
2. దేవుడు ఏ అక్కరా లేని వాడు
3. దేవుడికి సంతానము లేదు. ఆయన ఎవరి సంతానము కాదు.
4. దేవునికి సమానము ఏదీ లేదు.

## 42. కర్మపత్రము తప్పు ఒప్పుల పట్టిక మానవుని మెడలోనే వ్రేలాడదీయబడి ఉన్నది.

**54-52 :-** వీళ్ళు చేసిందంతా కర్మపత్రాలలో నమోదై ఉంది.

**54-53 :-** అలాగే ప్రతి చిన్న, పెద్ద విషయమూ వ్రాయబడి ఉంది.

**2-134 :-** అది గతించిన ఒక సమూహము. వారు చేసుకున్నది వారికి చెందుతుంది. మీరు చేసేది మీకు చెందుతుంది. వారి కర్మల గురించి మీరు ప్రశ్నింపబడరు.

**17-13 :-** మేము ప్రతి మనిషి యొక్క మంచి చెడులను అతని మెడలోనే వ్రేలాడ దీసాము. ప్రళయ దినాన మేము అతని కర్మల పత్రాన్ని బయటపెడతాము. దాన్ని అతను తెరిచిన పుస్తకములో చూచుకుంటాడు.

**18-49 :-** కర్మల పత్రాలు వారి ముందు ఉంచబడతాయి. నేరస్తులు ఆ పత్రాలలో వ్రాయబడి ఉన్న దాన్ని చూసి భీతిల్లుతూ "అయ్యో! మా దౌర్భాగ్యము, ఇదేమి కర్మపత్రము? ఇది ఏ చిన్న విషయాన్నీ, పెద్ద విషయాన్నీ వదలకుండా నమోదు చేసిందే!" అని వాపోవటము నీవు చూస్తావు. తాము చేసినదంతా తాము ప్రత్యక్షముగా చూచుకుంటారు. మీ ప్రభువు ఎవరికీ అన్యాయము చేయడు.

**41-46 :-** ఎవడైనా సత్కార్యము చేస్తే తన మేలు కోసమే చేసుకుంటాడు మరి ఎవరైనా దుష్కార్యానికి ఒడికడితే దాని దుష్ఫలితము అతని మీదే పడుతుంది. నీ ప్రభువు మాత్రము దాసులకు అన్యాయము చేసేవాడు కాడు.

**57-22 :-** ఏ ఆపద అయినా సరే అది భూమిలో వచ్చినదయినా, స్వయముగా మీ ప్రాణాలపైకి వచ్చినదయినా దానిని పుట్టించక ముందే అదొక ప్రత్యేక గ్రంధములో వ్రాయబడి ఉన్నది. అలా చేయుటకు అల్లాహ్‌కు చాలా తేలిక.

**2-162 :-** అందులో వారు ఎల్లకాలము ఉంటారు. వారి శిక్షను తగ్గించడము కానీ వారికి కొంత విడుపు నివ్వడం కానీ జరుగదు.

భగవద్గీత : జ్ఞానయోగము అధ్యాయము, 36, 37వ శ్లోకములు

*36వ. శ్లో :* *అపిచేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః ।*
*సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి ॥*

**భావము :** ఎంతోమంది పాపాత్ములలో నీవు ఎంత పెద్ద పాపాత్ముడవైనా కానీ,

కలుషిత నీటిని ఓడచే దాటినట్లు, పాపముల నుండి జ్ఞానమను శక్తిచే బయటపడగలవు, అదెలాగనగా.

*37వ. శ్లో :* *యథైధాంసి సమిద్ధోగ్నిః భస్మసాత్కురుతేర్జున ।*
*జ్ఞానాగ్ని స్సర్వ కర్మాణి భస్మసాత్కురుతే తథా ॥*

<u>భావము :</u> అగ్నిలో ఎన్ని కట్టెలు వేసినా అవి అన్నియూ కాలి బూడిదైనట్లు, జ్ఞానమను అగ్నిలో సర్వకర్మలు భస్మమై నశించిపోవును.

## 43. దేవుడు పాపములను క్షమిస్తాడు. సమస్త పాపములు (కర్మలు) క్షమింపబడుటయే ఆయన అపారకరుణ.

<u>**3-135 :**</u>- తమ ద్వారా ఏదైనా నీతిబాహ్యమైన పని జరిగిపోతే లేదా తమ ఆత్మలకు వారు ఏదైనా అన్యాయము చేసుకుంటే, వెంటనే దేవున్ని తలచుకొని తమ పాపాల క్షమాపణకై వేడుకుంటారు. నిజానికి దేవుడు తప్ప పాపాలను క్షమించే వాడు ఎవడున్నాడు?

<u>**6-16 :**</u>- ఆ రోజు ఎవరిపై నుంచి శిక్ష తొలిగింపబడుతుందో ఆ వ్యక్తి ని దేవుడు అపారముగా కరుణించినట్లే, అదే స్పష్టమైన విజయము.

## 44. దేవుడు సమస్త ప్రాణులకు మరణాంతరం ఏ జన్మనైనా ఇస్తాడు.

<u>**6-133 :**</u>- ఇంకా నీ ప్రభువు ఏ అక్కరాలేనివాడు, కనికరించేవాడు. ఆయన గనక తలచుకుంటే మీ అందరినీ తుదముట్టించి మిమ్మల్ని వేరొక వంశము నుండి పుట్టిన్చినట్లే, మీ స్థానములో తాను కోరిన వారిని వసింపజేస్తాడు.

## 45. పునర్జన్మలను విశ్వసించని వాడు దైవాన్ని విస్మరించిన వాడు మరియు దేవునికి అబద్ధాలను అంటగట్టేవాడు.

<u>**19-66**</u> :- "ఏమిటీ! నేను చచ్చిన తర్వాత మళ్ళీ బ్రతికించి తీయబడతానా?" అని మనిషి అంటున్నాడు.

<u>**19-67**</u> :- అంతకు ముందు అతనికంటూ ఒక అస్థిత్వము లేనప్పుడు మేము అతనిని సృష్టించామన్న సంగతి ఆ మనిషి మర్చిపోయాడు.

<u>23-34</u> :- మీరు గనక మీలాంటి మనిషిని అనుసరించారంటే తప్పక నష్టపోతారు.
<u>23-35</u> :- ఏమిటీ, మీరు చచ్చిపోయి ఎముకలుగా, మట్టిగా మారిపోయిన తర్వాత కూడా మీరు మళ్ళీ లేపడతారని ఇతను వాగ్దానము చేస్తున్నాడా?
<u>23-36</u> :- అసంభవము మీకు చేయబడే ఈ వాగ్దానము అసత్యము.
<u>23-37</u> :- జీవితము అంటే అసలు ప్రాపంచిక జీవితమే. మనము ఇక్కడే బ్రతికి, ఇక్కడే చస్తాము. మళ్ళీ రెండక మారు సజీవముగా వచ్చేది ఉండదు.
<u>23-38</u> :- ఇతనూ మనిషే అయినా కూడా దేవునికి అబద్దములు అంటగట్టు చున్నాడు మేము ఇతన్ని నమ్మేది లేదు.

**భగవద్గీత : సాంఖ్యయోగము అధ్యాయము 13, 16వ శ్లోకములు**

*13వ. శ్లో॥ దేహినోస్మిన్ యథాదేహే కౌమారం, యౌవ్వనం జరా ।*
*తథాదే హాంతర ప్రాప్తిః ధీరస్తత్ర న ముహ్యతి ॥*

<u>భావము</u> : దేహి ధరించిన దేహమునకు బాల్యము,యౌవనము,కౌమారము, వృద్ధాప్యము ఎట్లు కలుగుచున్నవో అట్లే మరణము కూడా కలుగుచున్నది. జ్ఞానము కలవాడు అట్టి దేహమును గూర్చి మోహమునపడడు.

*16 శ్లో॥ నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః ।*
*ఉభయోరపి దృష్టోన్తః త్వనయో స్తత్వదర్శిభిః ॥*

<u>భావము:</u> సత్తు అయిన ఆత్మతో కలిసియున్న జీవునకు నాశనము లేదు. అలాగే అసత్తు అగు దేహమునకు ఉనికి ఏ మాత్రము లేదు. దేహియైన జీవాత్మకు నాశనము లేదని , దేహమునకు శాశ్వతము అను మాటే లేదు అను నిశ్చయ స్థితులను తత్వవిధులైన వారికి బాగా తెలుసు.

**భగవద్గీత : కర్మయోగము అధ్యాయము, 35వ శ్లోకము**

*శ్లో॥ శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్టితాత్ ।*
*స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావః ॥*

<u>భావము</u> : పరధర్మమును ఆచరించుటకంటే విగుణమైనా స్వధర్మమే శ్రేయస్కర మైనది. పరధర్మములో ఉండే భయముకంటే స్వధర్మములో మరణించుటైనా మంచిదే.

**46. పునర్జన్మ విషయము అతీంద్రియమైనది**

<u>50-3</u> :- మేము మరణించి మట్టిగా మారిన తర్వాత (మళ్ళీ బ్రతికించబడతామా), ఈ విధముగా మరలా సజీవులై రావడము చాలా అసంభవమైన విషయము. (బుద్ధికి అందని విషయము)

**47. సమస్త ప్రాణుల చావు, పుట్టుకలు (పునర్జన్మములు) కర్మరీత్యా అల్లాహ్ చేతిలోనే ఉన్నాయి.**

<u>39-42</u> :- అల్లాహ్ యే ఆత్మలను (ప్రాణులను) మరణ కాలమున వశపరచు కొనేవాడు. మరణించిన వాని ఆత్మలకు దేనికైతే మరణము నిర్ణయింపబడతుందో దానిని తనవద్దే ఆపుకొని మిగతా వారి ఆత్మలను నిర్ణీత సమయము వరకు తిరిగి పంపుతాడు. ఇందులో ఆలోచించే వారికి గొప్ప సూచనలున్నాయి.

<u>53-44, 45, 46, 47</u> :-

<u>53-44</u> :- నిశ్చయముగా ఆయనే మరణింపజేసేవాడు మరియు జీవితాన్ని ప్రసాదింపజేసేవాడు.

<u>53-45</u> :- నిశ్చయముగా ఆడా, మగా జంటలను సృషించిన వాడు ఆయనే

<u>53-46</u> :- ప్రవహింపజేసిన వీర్య బిందువు నుండి

<u>53-47</u> :- మరొక జీవితమును ప్రసాదించడము ఆయనకే (దేవునికే) చెల్లును.

**48. అండజములు, పిండజములు, ఉద్భిజములు దేవుని సృష్టియే.**

<u>6-95</u> :- నిస్సందేహముగా విత్తనాన్ని, టెంకను చీల్చేవాడు దేవుడే. ఆయన జీవమున్న దానిని జీవము లేని దానిలో నుంచి తీస్తాడు జీవము లేనిదానిని జీవమున్న దానిలో నుంచి తీసేవాడు ఆయనే (దేవుడే). ఆయనే నిజమైన దేవుడు మరి అలాంటప్పుడు మీరు సత్యము నుండి ఎటుమరలిపోతున్నారు.

<u>3-27</u> :- నువ్వే రాత్రిని పగలు లోనికి ప్రవేశింపజేస్తావు. పగలుని రాత్రిలోనికి తీసుకెళతావు. నువ్వే నిర్జీవమైనవాటి నుంచి జీవమున్న వాటిని తీస్తున్నావు మరి నువ్వే జీవమున్న వాటి నుండి నిర్జీవమైన వాటిని వెలికితీస్తున్నావు. ఇంకా నీవు కోరిన వారికి లెక్కలేనంత ఉపాధిని ఇస్తున్నావు.

## 49. చావు, పుట్టుకలు ఆయన చేతిలోనివే, మరణించిన వానిని తిరిగి పుట్టించేదీ ఆయనే !

30-19 :- ఆయన సజీవిని నిర్జీవి నుంచి, నిర్జీవిని సజీవి నుంచి వెలికి తీస్తాడు ఆయనే భూమి మృతి చెందిన తర్వాత దానికి ప్రాణము పోస్తాడు. మీరు కూడా అలాగే తీయబడతారు.

**భగవద్గీత : సాంఖ్యయోగము అధ్యాయము, 22 వ శ్లోకము**

*శ్లో॥ వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోపరాణి ।*
*తథా శరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి నవాని దేహీ ॥*

భావము : మానవుడు పాతవస్త్రమును వదిలి, కొత్త వస్త్రమును ధరించునట్లు ఆత్మ శిథిలావస్థ కొచ్చిన పాత దేహమును వీడి కొత్తశరీరములో ప్రవేశించుచున్నది.

## 50. తౌరాతు గ్రంథము (జనన, మరణములను ధృవీకరిస్తుంది) అది ముస్లీములయిన ప్రవక్తలకు , యూదులకు సమస్యల పరిష్కారిణి.

5-44 :- మేము తౌరాతు గ్రంధమును అవతరింపజేశాము. అందులో మార్గదర్శకము, జ్యోతీ ఉన్నాయి. ఈ తౌరాతు గ్రంధ ఆధారముగానే ముస్లీములైన ప్రవక్తలు, రబ్బానీలు , ధర్మవేత్తలు యూదుల సమస్యలను పరిష్కరించేవారు.

## 51. పూర్వపు గ్రంథాలను ఖుర్ఆన్ ధృవీకరిస్తోంది. ఈ విషయములో తిరస్కారులుగా ఉండకండి.

2-41 :- మీ వద్ద ఉన్న గ్రంధాలకు ధృవీకరణగా నేను అవతరింపజేసిన ఈ ఖుర్ఆన్ గ్రంధాన్ని విశ్వసించండి. దీనిపట్ల అందరికంటే ముందు మీరే తిరస్కారులు కాకండి.

## 52. ఖురాను దైవ గ్రంథము, అది పూర్వ గ్రంథముల ధృవీకరణ.

2-89 :- వారి వద్ద ముందు నుంచే యున్న దైవగ్రంధాన్ని (భగవద్గీతను) ధృవీకరించే గ్రంథము (ఖురాను) అల్లాహ్ (దేవుని) వద్ద నుండి వచ్చినది మరి చూడబోతే దీనిరాకకు మునుపు తమకు అవిశ్వాసుల పై విజయము చేకూరాలని వారు స్వయముగా అభిలషించేవారు, ఇప్పుడు సత్యగ్రంధము వచ్చినా వారు తిరస్కరించారు. అటువంటి తిరస్కారుల పై దేవుని శాపము పడుతుంది.

**53. పూర్వ గ్రంథముల ముఖ్య విషయాలను విపులీకరించేది ఖుర్ఆన్.**

10-37 :- ఈ ఖురాను దేవుడు పంపిన వాణి ద్వారా కాకుండా ఇతరుల కల్పన తో వ్రాయబడిన గ్రంథము కాదు, పైగా ఇది తనకంటే ముందు అవతరించిన గ్రంథాలను ధృవీకరించే గ్రంథము. ఇంకా ముందు గ్రంథములోని ముఖ్య విషయములను విపులీకరించేది. ఇది సర్వ లోకాల ప్రభువు వద్ద నుంచి వచ్చినదను విషయములో సందేహానికి ఆస్కారమే లేదు.

**54. దైవ ఆదేశాలను పొందుపరచబడినది తౌరాతు . తౌరాతును కాదని న్యాయనిర్ణయము చేసేవాడు విశ్వాసియే కాడు.**

5-43 :- దైవాదేశాలు పొందు పరచబడియున్న తౌరాత్ గ్రంథము తమవద్ద ఉన్నప్పటికీ, వారు నిన్ను ఎట్లు న్యాయనిర్ణేతగా చేసుకుంటున్నారు? యదార్థమేమి టంటే వారు అసలు విశ్వాసులే కాదు.

5-44 :- మేము తౌరాత్ గ్రంథాన్ని అవతరింపజేశాము. అందులో మార్గదర్శకత్వము జ్యోతి ఉండేవి.

**55. సమస్త మానవాళికి ఒక్క దేవుడిని పరిచయం చేస్తుంది. ఆరాధించని వారిని హెచ్చరిస్తుంది.**

81-27 : ఇది సమస్త లోకవాసుల కొరకు హితోపదేశము.

14-52 :- ఈ ఖురాను సమస్త మానవుల కొరకు ఒక సందేశము. తద్వారా వారిని హెచ్చరించడానికి, దేవుడే ఆరాధ్యదైవమని వారు గ్రహించడానికి ఇది పంపబడినది.

**56. దేవున్ని నిందించే బహుదైవారాధకులను, తనకు ఇష్టంలేని వారిని దేవుడే అపమార్గం పట్టిస్తాడు. వారికి మార్గము అర్థము కానివ్వడు.**

6-110 :- తొలిసారి ఏ విధముగానైతే వీళ్ళు దీనిని విశ్వసించలేదో అదే విధముగా మేము కూడా వీరి హృదయాలను వీరి చూపులను త్రిప్పి వేస్తాము. వారిని వారి తలబిరుసుతనముతోనే దేవుని మార్గము విడిచి దూరముగా తిరిగేలా చేస్తాము.

<u>6-111</u> :- మేము వాళ్ళ దగ్గరికి దూతలను పంపినా, మృతులు వారితో మాట్లాడి "ఇది మంచి మార్గము, ఇది చెడు మార్గము, ఇది దేవుని మార్గము, ఇది మాయా మార్గము'' అని చెప్పినా, సమస్త వస్తువులనూ, సమస్త జ్ఞానమునూ వారి ఎదుటే తెచ్చి పెట్టినా, వారు విశ్వసించేది మాయాజ్ఞానమునే. వారు దేవుని జ్ఞానమును విశ్వసించరు.

**భగవద్గీత : విజ్ఞానయోగము అధ్యాయము, 20, 21, 22, 23వ శ్లోకములు**

***20వ.శ్లో॥*** *కామై స్తైస్తై ర్హృజ్ఞానా: ప్రపద్యంతేన్య దేవతాః ।*
*తం తం నియమ మాస్థాయ ప్రకృత్యానియతాస్స్వయా ॥*

<u>భావము</u> : అనేకములైన ప్రపంచ కోర్కెలు కలవారు జ్ఞానము లేనివారై తమ తమ స్వభావాలకు అనుగుణంగా వారివారి నియమములను బట్టి అన్యదేవతలను ఆరాధించుచుందురు.

***21వ.శ్లో॥*** *యో యో యాం యాం తనుం భక్త శ్రద్ధ యార్చితుమిచ్ఛతి।*
*తస్య తస్యాచలాం శ్రద్ధా తామేవ విదధామ్యహమ్ ॥*

<u>భావము</u> : ఎవడెవడు ఎట్టి శ్రద్ధతో, ఎట్టి మూర్తిని పూజించునో అటువంటి వానికి వాని శ్రద్ధ ప్రకారము అదే దేవతను వదలకుండా పూజించునట్లు నేను చేయుదును.

***22వ.శ్లో॥*** *స తయా శ్రద్ధయా యుక్త స్తతస్యారాధన మీహతే ।*
*లభతే చతతః కామాన్ మయైవ విహితాన్ హితాన్ ॥*

<u>భావము</u>: వాడు శ్రద్దతో ఆ దేవతనే ఉపాసించగా, వాడు కోరుకున్న కోర్కెలు నెరవేరునట్లుగా నేనే చేయుచున్నాను. దానితో వాని కోర్కెలు నా వలననే నెరవేరుచున్నవి.

***23వ.శ్లో॥*** *అన్తవస్తు ఫలం తేషాం తద్భవత్యల్ప మేధసామ్ ।*
*దేవాన్ దేవయజో యాంతి మద్భక్తా యాంతి మామపి ॥*

<u>భావము</u> : అల్పబుద్ధుడైనవాడు పొందు ఫలితములు అంతంత మాత్రమే ఉండును. అవి శాశ్వతమైనవి కావు. ఈ విధముగా ఆచరించు దేవతా భక్తులు దేవతలలోనికే చేరిపోవుదురు. నా భక్తులు నన్ను చేరగలరు.

**భగవద్గీత: రాజవిద్యా రాజగుహ్య యోగము అధ్యాయము, 23వ శ్లోకము**

*శ్లో॥ యేప్యన్యదేవతా భక్తా యజన్తే శ్రద్ధయాన్వితా:*
*తేపి మామేవ కౌంతేయ! యజ్యంత్యవిధి పూర్వకమ్ ॥*

భావము : ఎవడైతే శ్రద్ధతో అన్యదేవతారాధన చేయుచున్నాడో వాడు కూడా నన్నే ఆరాధించుచున్నాడు అయినా వాడు దారి తప్పినవాడై యున్నాడు.

**57. జిబ్రయేల్ దూత కాదు, ఆయన "నమ్మదగిన ఆత్మ".**

26-193 :- ఈ ఖురాను 'రూహుల్ అమీన్'(నమ్మదగిన ఆత్మ) అవతరింపజేశాడు అని ఉన్నది.

70-4 :- యాభైవేల సంవత్సరములతో సమాన పరిణామము గల రోజున దైవదూతలు మరియు జిబ్రయేల్ దేవుని వైపుకు అధిరోహిస్తారు.

2-97:- ఓ ప్రవక్తా ! వారికి చెప్పు "జిబ్రయేల్‌కు శత్రువైన ప్రతి వాడూ అల్లాహ్‌తోనే శత్రుత్వాన్ని కొనితెచ్చుకొన్నాడన్న యధార్థాన్ని గ్రహించాలి. ఎందుకంటే అల్లాహ్ సూచనల పైనే ఆయన నీ హృదయం పై ఈ సందేశాన్ని అవతరింపజేశాడు. ఈ ఖుర్‌ఆన్ తనకు పూర్వం వచ్చిన గ్రంథాలను ధృవీకరిస్తోంది." విశ్వసించే వారికి శుభవార్తను ఇస్తుంది.

2-98 :- ఎవరు దేవునికి ఆయన దూతలకు, ఆయన ప్రవక్తలకు, జిబ్రయీలుకు మరియు మీకాయిల్ కు శత్రువులుగా ఉంటారో అటువంటి అవిశ్వాసులకు అల్లాహ్ శత్రువుగా ఉంటాడు

78-38 :- ఏ రోజు ఆత్మ (జిబ్రయేల్) మరియు దేవతలు వరుసలు తీరి నిలబడి ఉంటారో ఆ రోజు కరుణామయుని అనుమతి పొందినవాడు తప్ప ఎవరూ మాట్లాడలేరు. మాట్లాడిన వాడు సరియైన మాటనే మాట్లాడుతాడు.

97-4 :- ఆ రాత్రియందు దైవదూతలు మరియు ఆత్మ (జిబ్రయేల్) తమ ప్రభువు ఉత్తర్వులపై సమస్త విషయాల నిర్వాహణ నిమిత్తము ఆకాశము నుండి భూమికి దిగి వస్తారు.

## 58. దేవుడు ఏ మానవునితోనూ ప్రత్యక్షముగా మాట్లాడడు. ఆయన తన జ్ఞానమును మూడు విధముల ద్వారా మానవునికి తెలుపును.

<u>42-51</u> :- దేవుడు ఏ మానవునితోనూ ప్రత్యక్షముగా మాట్లాడడు. దేవునితో మాట్లాడడము మనిషికి సాధ్యమయ్యే పని కాదు. దేవుడు తన జ్ఞానమును వాణి ద్వారా లేక తెర వెనుక నుంచో మనిషికి చేరవేస్తాడు. లేదా తాను కోరినది తన ఆజ్ఞతో సూచించడానికి తన ప్రతినిధిని పంపుతాడు. ఆయన మహోన్నతుడు, ఎంతో వివేకవంతుడు.

## 59. ప్రతి ప్రాణిని కనిపెట్టుకునే దూత ఉంటాడు

<u>86-4</u> :- తనను కనిపెట్టుకొని యుండే దూత లేకుండా ఏ ప్రాణీ లేదు.

**భగవద్గీత : పురుషోత్తమప్రాప్తి యోగము అధ్యాయము, 16, 17వ శ్లోకములు**

*16వ.శ్లో॥ ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవచ ।*
*క్షర: సర్వాణి భూతాని కూటస్థోక్షర ఉచ్యతే ॥*

<u>భావము</u> : లోకములోని పురుషులలో క్షరుడు,అక్షరుడు అను రెండురకముల పురుషులు కలరు.క్షరుడు సర్వజీవరాసుల శరీరములో జీవునిగా ఉన్నాడు.అక్షరుడు క్షరునితో కలిసి ఉన్నాడు.

*17వశ్లో॥ ఉత్తమ: పురుష స్త్వన్య:పరమాత్మే త్యుదాహృత: ।*
*యో లోక త్రయ మా విశ్య బిభర్త్యవ్యయ ~~ఈ~~శ్వర: ॥*

<u>భావము</u> : ఇద్దరు పురుషులకంటే ఉత్తముడైన పురుషుడు వేరొకడు కలడు. అతడే పరమాత్మ అని పిలువబడుచున్నాడు. అతడే ముల్లోకములందు వ్యాపించి నాశనము లేనివాడై సర్వప్రపంచమునకు అధిపతిగా, దేవునిగా ఉన్నాడు.

## 60. ప్రతి వ్యక్తీ (ప్రతి ప్రాణీ) త్రోలేవాడితో, సాక్ష్యమిచ్చే వాడితోనే వస్తాడు.

<u>50-21</u> :- ప్రతి వ్యక్తీ తన వెంట తనను తీసుకువచ్చే వాడొకడు, సాక్ష్యమిచ్చేవాడు ఒకడు ఉన్న స్థితిలో హాజరౌతాడు.

**50-21 :-** ప్రతి ప్రాణీ ఒక తోలేవాడితో మరొక సాక్ష్యమిచ్చే వాడితో సహా వస్తుంది.

## 61. విశ్వాసుల మార్గములో అవిశ్వాసులు ప్రవేశింపలేరు.

**48-15 :-** మీరు యుద్ధప్రాప్తిని తీసుకోవడానికి వెళ్తున్నప్పుడు వెనుక ఉండి పోయిన జనులు గబా గబా వచ్చి "మమ్ములను కూడా మీ వెంట రావడానికి అనుమతించండి" అని అంటారు. వారు దేవుని మాటనే మార్చి వేసి చూస్తున్నారు ఓ ప్రవక్తా! వారికి చెప్పేయి "మీరు ఎట్టి పరిస్థితిలోనూ మా వెంట రాలేరు. ఈ విధముగా దేవుడు ముందే చెప్పాడు" అప్పుడు వారు "అది కాదులెండి మీరు మాపై అసూయ చెందుతున్నారు." అని అంటారు. అసలు విషయమేమిటంటే, విషయాన్ని చాలా కొద్దిగానే గ్రహిస్తారు.

**48-16 :-** ఓ ప్రవక్తా ! పల్లెటూరి ప్రజలలో వెనుక ఉండి పోయిన వారితో ఇలా అను "త్వరలోనే మీరు తీవ్రంగా పోరాడేందుకు ఒక జాతితో తలపడేందుకు పిలుపు వస్తుంది. మీరు వారితో యుద్ధము చేయవలసి వస్తుంది లేదా వారంతటవారే ఆత్మసమర్పణ చేసుకుంటారు. ఆ సమయములో మీరు గనక విధేయత చూపితే దేవుడు మీకు ఉత్తమమైన ఫలితమును ప్రసాదిస్తాడు. ఒకవేళ మీరు లోగడ విముఖత చూపినట్లే విముఖులైతే మిమ్మల్ని బాధాకరమైన శిక్షకు గురిచేస్తాడు.

**48-17:-** 'గ్రుడ్డి వారిపై ఎలాంటి నిందారోపణ లేదు. కుంటి వారిపై కూడా ఎలాంటి నిందారోపణ లేదు. వ్యాధిగ్రస్తుని పై కూడా ఎలాంటి నిందారోపణ లేదు. ఎవడు దేవునికి ఆయన జ్ఞానమునకు విధేయుడై మసలుకుంటాడో దేవుడు అతన్ని సెలయేరులు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపచేస్తాడు. మరి వెన్ను చూపి తిరిగిపోయిన వారికి వ్యథాభరితమైన శిక్షను విధిస్తాడు'.

## 62. ప్రవక్త హెచ్చరించే వాడు మాత్రమే, ప్రవక్తలు దూతలు ఆరాధింపబడే వారు కాదు

**13-7 :-** ఓ ప్రవక్తా! నీ మాటను నమ్మడానికి నిరాకరించిన జనులు 'ఈ వ్యక్తి పై అతని ప్రభువు పంపిన ఏదైనా సూచన (మహిమ) ఎందుకు అవతరించలేదు' అని అంటారు, నీవు వాస్తవానికి వారిని హెచ్చరించేవాడివి మాత్రమే. ప్రతి జాతికీ ఒక మార్గదర్శకుడంటూ ఒకడున్నాడు.

<u>3-79</u> :- దూతలను, ప్రవక్తలను దేవునిగా చేసుకొమ్మని అతడు మీకు ఎప్పుడూ చెప్పలేదు. దేవుడు ఒక మనిషికి గ్రంధాన్ని, నిర్ణాయక శక్తినీ, ప్రవక్త పదవినీ ప్రసాదించగా అతనేమో అల్లాహ్‌ను వదలి మీరు నాకు దాసులుకండి అని ప్రజలకు చెప్పడము అతనికి తగిన పని కాదు.

<u>3-80</u> :- ఆయనైతే ఇదే చెప్పుతాడు " నిజమైన రబ్బానీలుకండి (భక్తులుకండి) మీరు పఠించే లేక బోధించే గ్రంథమునకు అనుగుణముగా దైవదూతలను లేక ప్రవక్తలను తమ ప్రభువుగా చేసుకోండని ఎంతమాత్రము చెప్పడు. మీరు ముస్లీమ్‌లయినప్పుడు ఒక ప్రవక్త మిమ్మల్ని తిరస్కారాన్ని ఆదేశించడము సాధ్యమేనా?"

## 63. ముహమ్మద్ ఎవరికీ తండ్రి కాదు. చివరి ప్రవక్త.

<u>33-40</u> :- ఓ ప్రజలారా! ముహమ్మద్ ప్రవక్త మీ మగవారిలో ఎవరికీ తండ్రి కాడు. ఆయన దేవుని యొక్క సందేశమును తెచ్చి ఇచ్చేవాడు. అంతేగాక ప్రవక్తల పరంపరను పరిసమాప్తము చేసే చివరివాడు. దేవుడు ప్రతీదీ తెలిసిన వాడు.

**భగవద్గీత: గుణత్రయవిభాగ యోగము అధ్యాయము, 4వ శ్లోకము**

*శ్లో॥ సర్వ యోనిషు కౌంతేయ మూర్తయా సంభవన్తి యాః ।*
*తాసాం బ్రహ్మ మహద్యోనిః అహం బీజప్రదః పితా ॥*

<u>భావము</u> : సర్వ యోనులందు పుట్టుచున్న సర్వజీవరాశులకు తల్లి మూల ప్రకృతి కాగా, బీజదాతనైన నేను వాటికి తండ్రినగుచున్నాను.

## 64. దేవుడొక్కడే అగోచర జ్ఞాని.

<u>72-26</u> :- ఆయన (దేవుడు) అగోచర జ్ఞానము కలవాడు తన అగోచర విషయము లను ఆయన ఎవరికీ తెలుపడు.

## 65. తన ఇష్ట ప్రవక్త కు మాత్రమే అగోచరాన్ని తెలుపును . అలాంటి వానికి పహారాదారులను నియమిస్తాడు

<u>72-27</u> :- తాను ఇష్టపడిన ప్రవక్తకు తప్ప ఇతరులకు తెలుపడు అయితే ఆ ప్రవక్తకు ముందూ వెనుకా పహారాదారులను నియమిస్తాడు.

## 66. ముహమ్మద్‌కు పూర్వ ప్రవక్తలు పురుషులే. వారూ అన్నం తినేవారే

21-7 :- "ఓ ముహమ్మద్ ప్రవక్తా! నీకు పూర్వము మేము ప్రవక్తలుగా పంపిన వారంతా పురుషులే" వారి వద్దకు మేము మా సందేశాన్ని పంపేవాళ్ళము. ఈ సంగతి నీకు తెలియకపోతే తెలిసిన జ్ఞానులను అడిగి తెలుసుకోండి.

21-8 :- మేము వారి శరీరాన్ని వారు అన్నము తినకుండా ఉండగలిగేలా నిర్మించలేదు. వారు ఎల్లకాలము ఉండేవారు కూడా కాదు.

## 67. ఖుర్‌ఆన్ గౌరవప్రదమైనది, సురక్షిత గ్రంథములో వ్రాయబడినది. లోకేశ్వరుని తరపు నుండి వచ్చినది పరిశుద్ధులు మాత్రమే ముట్టుకోగలరు.

56-77 :- నిశ్చయముగా ఈ ఖుర్‌ఆన్ చాలా గొప్ప గౌరవప్రదమయినది.

56-78 :- అదొక సురక్షిత గ్రంథములో నమోదైయున్నది.

56-79 :- పరిశుద్ధులు మాత్రమే దానిని ముట్టుకోగలరు.

56-80 :- ఇది సర్వలోకాల ప్రభువు తరపున అవతరించినది.

56-81 :- ఇటువంటి గొప్ప విషయాన్ని మీరు తేలికగా తీసుకుంటున్నారా?

## 68. సర్వులూ ఒకే ప్రాణితో పుట్టించబడ్డారు నివాస స్థలము, అప్పగింత స్థలము.

6-98 :- దేవుడు మిమ్మల్ని ఒకే ప్రాణితో పుట్టించాడు. ఆ పైన ప్రతి ఒక్కరికీ ఒక నివాస స్థలమునూ, ఒక అప్పగింత స్థలమునూ ఏర్పాటు చేశాడు. ఈ సూచనలను మేము అవగాహనా శక్తి గలవారి కొరకు విశదీకరించాము.

## 69. పరలోక ప్రాప్తియే గమ్యము. అది దేవుని వద్దే ఉన్నది

3-14 :- స్త్రీలు, సంతానము మరియు జమచేసి పెట్టబడిన వెండి, బంగారు రాశులు, మేలు జాతి గుర్రాలు, పశువులు, పొలాలు మొదలైన మనోహరమైన వస్తువులు ఆకర్షణీయముగానున్న అన్ని వస్తువులు అన్నియూ ఇహలోక జీవభోగమే గానీ పరలోక ప్రాప్తి కాదు. అసలైన పరలోక గమ్యస్థానము దేవుని వద్దనేయుంది.

## 70. జన్మల సంస్కారులకే శాంతి నిలయము

6-127 :- వారి కొరకు వారి ప్రభువు వద్ద శాంతి నిలయము ఉంది. వారి మంచి పనుల సంస్కారబలము చేత శాంతి లభించగా వారికి దేవుడు రక్షకుడుగా ఉంటాడు.

## 71. అంతిమ గృహము మేలైనది

13-24 :- మీరు చూపిన సహనానికి మీపై శాంతి కురియుగాక. "మీకు లభించిన అంతిమ గృహము ఎంతో మంచిది" అని వారు అంటారు.

## 72. పరలోకము మీకు ఏ మాత్రము తెలియదు.

30-7 :- వారికి ప్రాపంచిక జీవితము యొక్క విషయాలు మాత్రమే తెలుసు. పరలోకము గురించి వారికి బొత్తిగా ఏమాత్రము తెలియదు.

## 73. గడువు తీరితే ప్రభువు సాన్నిధ్యం

30-8 :- "ఏమిటీ, వారు తమ పుట్టుక గురించి లోతుగా ఆలోచించడము లేదా! దేవుడు భూమి ఆకాశములను వాటి మధ్యలోనున్న సమస్తమును అత్యుత్తమ రీతిలో నిర్ణీత కాలము వరకు మాత్రమే సృష్టించాడు. గడువు అయిపోయిన తర్వాత తమ ప్రభువును కలుసుకోవలసియుందను విషయాన్ని మరిచిపోయారు"

## 74. ముక్తి - నరకాగ్ని.

40-41 :- ఓ నా జాతి ప్రజలారా! ఇది ఎంత విచిత్రమైన విషయము, నేనేమో మిమ్మల్ని ముక్తి వైపు (మోక్షం వైపునకు) పిలుస్తున్నాను. మరి మీరెమో నన్ను ప్రపంచము వైపుకు (నరకాగ్ని వైపుకు) పిలుస్తున్నారు.

## 75. ఇహలోకం- పరలోకం

42-20 :- ఎవరైతే పరలోక పంటను ఆశిస్తారో మేము వారికి పంటను సమృద్ధిగా కలుగునట్లు చేస్తాము, మరి ఎవరైతే ఇహలోక పంటను ఆశిస్తారో వారికి మేము అదే కలుగజేస్తాము. అలాంటి వ్యక్తులకు పరలోకములో ఎటువంటి భాగము ఉండదు.

## 76. ప్రథమం ఇహలోకం, అంతిమం పరలోకం

53-25 :- వాస్తవానికి మానవునకు అంతిమము పరలోకము(మోక్షము) అలాగే ప్రథమము ఇహలోకము. ఇహలోకము, పరలోకము రెండు దేవుని ఆధీనములోనే ఉన్నాయి.

## 77. దేవుడు ఇచ్చేదే మోక్షం. దేవదూతలు (ఆ విషయములో ) అశక్తులు.

53-26 :- ఆకాశములో ఎందరో దేవదూతలున్నారు కానీ వారి సిఫారసు ఏ మాత్రము పనికి రాదు. దేవుడు ఎవరిపట్ల ప్రసన్నుడు అవుతాడో వానికే మోక్షం లభిస్తుంది. దేవుని ఇష్టంతోనే ఎవరికైనా మోక్షం రావాలి.

## 78. రెండు తూర్పులు - రెండు పడమరలు

55-17 :- రెండు తూర్పులకు ప్రభువు దేవుడే. అలాగే రెండు పడమరలకు కూడా దేవుడు ఆయనే.

## 79. దేవుడే కార్యకర్త

73-9 :- ఆయనే తూర్పు పడమరలకు ప్రభువు (అధిపతి) ఆయన తప్ప మరొక ఆరాధ్య దైవం లేదు కావున నీవు ఆయననే కార్యకర్తగా చేసుకో.

## 80. దేవుని ప్రసాదం ! పునరావృతమయ్యే ఏడు ఆయతులు.

15-87 :- మేము నీకు ఏడు ఆయత్‌లను ఇచ్చియున్నాము. అవి పదే పదే పునరావృతం అవుతుంటాయి. ఇంకా మహోన్నతమైన ఖుర్‌ఆన్‌ను నీకు ప్రసాదించాము.

**భగవద్గీత : విభూతి యోగము అధ్యాయము, 6వ శ్లోకము**

*శ్లో॥ మహర్షయ స్సప్త పూర్వే చత్వారో మనవ స్తథా ।*
*మద్భావ మానసా జాతా యేషాంలోక ఇమాఃప్రజా ॥*

భావము : మొదట ప్రపంచములో సప్త మహర్షులు, చతుర్ మనువులు నా సంకల్పము చేత తయారైనాయి, తర్వాత వాటి వలన సమస్త జీవరాసులను సృష్టించాను.

## 81. అనవసర విషయాలు - విచారణ

17-36 :- మీకు తెలియని విషయాల వెంట పడకండి ఎందుకంటే చెవి, కన్ను, హృదయము వీటన్నింటినీ ప్రశ్నించి విచారించడము జరుగుతుంది.

## 82. రేపు చేస్తానని చెప్పకు (నీవు ఏమీ చేయలేవు)

18-23 :- "ఏ విషయములో కూడా నేను ఈ పనిని రేపు చేస్తాను" అని చెప్పకు (నీవు ఏమీ చేయలేవు)

## 83. జ్ఞాన విముఖత - సన్మార్గ భ్రష్టత

18-57 :- దేవుడు తన జ్ఞానముతో హితబోధ చేసినప్పుడు దానికి విముఖులై పోవుదురు. అట్టివారలకు జ్ఞానము ఎప్పటికీ అర్థం కాకుండా మేము వారి హృదయముల మీద తెరలు వేసి ఉంచాము మరియు వారి చెవులకు చెవుడు, కన్నులకు గుడ్డితనము కలిగించాము. కావున నీవు వారిని సన్మార్గము వైపుకు పిలిచినా, వారు ఎన్నటికీ సన్మార్గం వైపు రాలేరు.

## 84. నేటి ఈ దినము ప్రళయ దినమే.

30-29 :- దుర్మార్గులైనటువంటి వారు తెలివి లేకుండా తమ కోర్కెలను అనుసరిస్తారు. దేవుడు మార్గభ్రష్టత్వంలో వదలిన మనిషికి మార్గదర్శకత్వము ఎవడు చేయగలడు?

47-23 :- అటువంటి అజ్ఞానులను దేవుడు తన జ్ఞానము నుండి బహిష్కరించాడు. వారిని చెవిటి వారిగా మరియు గ్రుడ్డివారిగా చేశాడు.

## 85. ప్రళయము తథ్యం - ప్రభవము తథ్యం

30-56 :- జ్ఞానము మరియు విశ్వాసము అనుగ్రహింపబడిన వారు ఇలా అంటారు. వాస్తవానికి అల్లాహ్ మూలగ్రంథములో వ్రాసిన దాని ప్రకారము మీరు పునరుత్థాన దినము వరకు ఇహలోకంలో ఉన్నారు. ఇక నేడే ప్రళయ దినము కాని మీరు నిశ్చయముగా దీనిని తెలుసుకోలేక పోయారు.

22-6 :- అల్లాహ్ (దేవుడు) యే సత్యము గనుక మృతులను తిరిగి బ్రతికించేవాడు ఆయనే. అన్నిటిపై ఆయనే అధికారము కలవాడు. కనుక ఇదంతా జరుగుతోంది.

<u>22-7</u> :- ప్రళయము రావడము తథ్యం. అందులో సందేహానికి ఆస్కారమే లేదు. నిశ్చయముగా అల్లాహ్ సమాధులలో యున్న వారిని తిరిగి లేపుతాడు.

<u>39-42</u> :- అల్లాహ్‌యే ఆత్మలను వాటి మరణ సమయములో స్వాధీనము చేసుకుంటాడు. మరణము రాని వారి ఆత్మలను కూడా వాటి నిద్రావస్థలో ఆయన వశపరచుకొంటున్నాడు. మరియు మరణ ఉత్తర్వు ఖరారైన వారి ఆత్మలను ఆపుకొంటున్నాడు. ఇతర ఆత్మలను ఒక నిర్ణీత గడువు వరకు వదలిపెడుతున్నాడు. చింతన చేసేవారి కోసము ఇందులో ఎన్నో సూచనలు ఉన్నాయి.

**భగవద్గీత : అక్షరపరబ్రహ్మ యోగము అధ్యాయము, 17, 18, 19వ శ్లోకములు**

*17వ.శ్లో॥* *సహస్రయుగ పర్యన్త మహర్య ద్బ్రహ్మణో విదుః ।*
*రాత్రిం యుగ సహస్రాన్తామ్ తేహెూ రాత్ర విదో జనాః ॥*

<u>భావము</u> : వేయి యుగములు ఒక పగలుగా, అలాగే వేయి యుగములు ఒక రాత్రిగా పెద్ద అయిన దేవునికి లెక్కించబడుచున్నవి. ఏ జనులైతే తెలియగలరో అట్టి వారు తమ రాత్రిని పగలును తెలియగలరు.

*18వ.శ్లో॥* *అవ్యక్తా ద్వ్యక్తయ స్సర్వాః ప్రభవస్త్యహరాగమే ।*
*రాత్ర్యాగమే ప్రళీయన్తే తత్రైవా వ్యక్త సంజ్ఞకే ॥*

<u>భావము</u> : పగలు, రాత్రిని గురించి తెలిసిన వారికి పగలు కాలములో సమస్త ప్రపంచము వ్యక్తమగుచున్నట్లు తెలియుచున్నది అట్లే రాత్రి కాలములో వ్యక్తమగు చున్న ప్రపంచమంతయూ అవ్యక్తమగుచున్నట్లు తెలియుచున్నది. ప్రపంచము యొక్క వ్యక్తావ్యక్తములు జీవుని యొక్క రాత్రి, పగలునుబట్టి కలుగుచున్నవి.

*19వ.శ్లో॥* *భూత గ్రామస్స ఏవాయం భూత్వాభూత్వా ప్రళీయతే ।*
*రాత్ర్యాగమే వశః పార్థ! ప్రభవత్యహరాగమే ॥*

<u>భావము</u> : సకల జీవరాశులు పగలు జీవించుచున్నవి. రాత్రి అయిన వెంటనే ప్రళయమును పొందుచున్నవి. తిరిగి పగలైన వెంటనే ప్రభవమును పొందుచున్నవి. ఇట్లు రాత్రీ పగళ్ళు ప్రళయమునూ, ప్రభవమునూ కర్మవశమున సకల జీవరాశు లు పొందుచున్నవి.

## 86. మరణము పిదప జననము. ఇహంలోనే స్త్రీ, పురుషులుగా జన్మలు (పునర్జన్మ కలదు)

53-44 : ఆయనే నిశ్చయముగా మరణింపజేయుచున్నాడు, తిరిగి ఆయనే జీవితమును ఇస్తున్నాడు.

53-45 :- ఆయనే ఆడ మనిషిగా, మగమనిషిగా పుట్టించుచున్నాడు.

53-46 :- మరు జన్మ గర్భములో కార్చబడిన వీర్యబిందువుతోనే.

53-47 :- రెండవసారి బ్రతికించేవాడు ఆయనే.

## 87. దైవసూచనలకు పెడార్థం కలిగిస్తే నరకాగ్ని తప్పదు

41-40 : నిశ్చయముగా మా సూచనలకు వికృతార్ధమును అంటగట్టే వారు మాకు కనిపించకుండా ఉండలేరు. అయితే పునరుత్థానదినమున వాడు నరకాగ్నిలో పడవేయబడును. మీరు చేసేదంతా దేవుడు చూస్తున్నాడు.

## 88. అంతిమదినము ఎవరి సిఫారసు పనికి రాదు

2-48 :- ఎవరూ ఎవరికీ ఎలాంటి ప్రయోజనము చేకూర్చలేని, ఎవరి సిఫారసు స్వీకరించబడని, ఎవరి వద్ద పరిహారము తీసుకోబడని, ఎలాంటి సహాయము అందజేయబడని ఆ అంతిమదినమునకు భయపడండి.

## 89. సిరిసంపదలు ఆ రోజు పనికి రావు.

3-10 :- అవిశ్వాసులను వారి అంతిమ దినమున వారి సిరిసంపదలు గానీ, వారి సంతానముగానీ, కర్మపత్రము నుండి అల్లాహ్ శిక్ష నుండి విడిపించడములో ఏ మాత్రము ఉపయోగపడవు. నరకానికి ఇంధనము అయ్యేవారు వీరే.

## 90. అంతిమ దినము నాడే సఫలీకృతునికి - మోక్ష ప్రాప్తి.

3-9 : దేవుడు నిశ్చయముగా జనులందరినీ ఏదో ఒకరోజు సమీకరిస్తాడు. ఆ రోజును గురించి ఎలాంటి అనుమానము లేదు. అల్లాహ్ తన వాగ్దానానికి విరుద్ధముగా వ్యవహరించడు.

3-114 : అల్లాహ్‌ను, అంతిమదినమును కూడా వారు విశ్వసిస్తారు. మంచిని

చేస్తారు, చెడును ఆపుతారు. సత్కార్యముల కోసం, దేవుని సేవ కోసం ఒకరికొకరు పోటీ పడతారు. వీరు సజ్జనుల కోవకు చెందినవారు

3-185 : ప్రతి ప్రాణీ మృత్యువును రుచి చూడవలసిందే. ప్రళయములో అంతిమ దినమున మీరు అందరూ కర్మల పూర్తి ఫలితమును పొందుతారు. అప్పుడు ఎవడు నరకాగ్నిలో పడకుండా మోక్షములో ప్రవేశిస్తాడో అతడు నిశ్చయముగా సఫలీకృతుడైనట్లే. ప్రాపంచిక జీవితమైతే మాయ తతంగము తప్ప మరేమీ కాదు. అది మోసపూరిత జీవితమే.

## 91. నమాజ్ (దేవుని ఆరాధన) - జకాత్ (దేవుని సేవ) మాత్రమే దైవ మార్గములో ముఖ్యమైనవి

31-4 : సద్వర్తనులైన వారు నమాజును నెలకొల్పుతారు, జకాత్ ఇస్తూ ఉంటారు. పరలోకం పై పూర్తి విశ్వాసం కలిగి ఉంటారు.

4-77 : మీ చేతులను ఆపుకొని “నమాజును నెలకొల్పుతూ ఉండండి, జకాతును చెల్లిస్తూ ఉండండి” అని ఆదేశించిన వారిని నీవు చూడలేదా?

5-12 : ఇంకా అల్లాహ్ వారితో ఇలా అన్నాడు. నిశ్చయముగా నేను మీకు తోడుగా యున్నాను. మీరు గనక నమాజును నెలకొల్పుతూ యుంటే, జకాతు ఇస్తూ ఉంటే, నా ప్రవక్తలను గౌరవించి వారికి సహాయపడితే దేవునికి ఉత్తమ రుణాన్ని ఇస్తూ ఉంటే నేను మీ చెడులను మీ నుండి దూరం చేస్తాను.

5-55 : ఓ ముస్లీములారా! వాస్తవానికి అల్లాహ్, ఆయన ప్రవక్త నమాజును నెలకొల్పి, జకాతును చెల్లించే, రుకూ చేసే విశ్వాసులు మాత్రమే మీ స్నేహితులుగా ఉండాలి.

9-5 : ఒకవేళ వారు పశ్చాత్తాపపడి నమాజును నెలకొల్పితే, జకాతు విధిగా చెల్లిస్తే వారి మార్గాన వారిని వదలిపెట్టండి. నిశ్చయముగా దేవుడు క్షమించేవాడు, కరుణించేవాడు.

**భగవద్గీత: జ్ఞానయోగము అధ్యాయము, 37 వ శ్లోకము**

*శ్లో॥ యథైధాంసి సమిద్ధోగ్ని భస్మసాత్కురుతేర్జున ।*
*జ్ఞానాగ్ని స్సర్వ కర్మాణి భస్మసాత్కురుతే తథా ॥*

<u>భావము</u> : అగ్నిలో ఎన్ని కట్టెలు వేసినా అవి అన్నియూ కాలి బూడిదైనట్లు, జ్ఞానమను అగ్నిలో సర్వకర్మలు నశించి భస్మమైపోవును.

<u>**9-11**</u> : ఇప్పటికైనా వారు పశ్చాత్తాపము చెంది నమాజును నెలకొల్పుతూ జకాతును విధిగా చెల్లించడము మొదలుపెడితే వారు మీ ధార్మిక సోదరులే. తెలిసిన వారి కోసం మేము మా ఆయతులను ఈ విధముగా విడమరచి చెపుతున్నాము.

<u>**9-18 :**</u> అల్లాహ్‌ను అంతిమ దినమును విశ్వసిస్తూ నమాజును నెలకొల్పుతూ, జకాతును విధిగా చెల్లిస్తూ అల్లాహ్‌కు తప్ప వేరొకరికి భయపడనివారు మాత్రమే దేవుని మస్జిద్ నిర్వహణకు తగినవారు. సన్మార్గమును పొందినవారు వారేనని చెప్పవచ్చును.

<u>**9-71 :**</u> విశ్వాసులైన పురుషులూ, విశ్వాసులైన స్త్రీలు వారంతా ఒకరికొకరు మిత్రులుగా, సహాయకులుగా చేదోడు, వాదోడుగా ఉంటారు వారు మంచిని గురించి ఆజ్ఞాపిస్తారు. చెడును గురించి వారిస్తారు. నమాజును నెలకొల్పుతారు. జకాతును చెల్లిస్తారు. అల్లాహ్‌కు ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారు. దేవుడు తన కారుణ్యాన్ని కురిపించేది వీరిపైనే. నిస్సందేహముగా దేవుడు సర్వాధిక్యుడు వివేచనాశాలి.

**భగవద్గీత: భక్తి యోగము అధ్యాయము, 8,10 వ శ్లోకములు**

*8వ.శ్లో॥* *మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ ।*
*నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం నసంశయ: ॥*

<u>భావము</u> : నా యందే మనస్సు ఉంచి ఎల్లప్పుడు నన్నే తలచుచుండుము. నా యందే బుద్ధి నుంచుము. ఆ తర్వాత నన్నే పొంది నా యందే నిలుతువు ఈ విషయములో అనుమానము లేదు.

*10వ.శ్లో॥* *అభ్యాసే ప్యసమర్థోసి మత్కర్మ పరమోభవ ।*
*మధర్మమపి కర్మాణి కుర్వన్ సిద్ధి మవాప్స్యసి ॥*

<u>భావము</u> : మనస్సు నిలుపు అభ్యాసమునకు అసమర్థుని వైతే నా పనులు చేయుము. నా సేవ చేయుట వలన మోక్షమును పొందవచ్చును.

## 92. సహనము మరియు నమాజ్ మేలైనవి

2-45 : మీరు ఓర్పు ద్వారా నమాజు ద్వారా సహాయము అర్థించండి. నిశ్చయముగా అది కష్టమైన పనే. కాని అల్లాహ్ (దేవునికి) భయపడే వారికి ఇది సులభమైన పనే.

2-153 : ఓ విశ్వాసులారా! సహనము మరియు నమాజు ద్వారా సహాయము అర్థించండి. దేవుడు సహనం పాటించే వారికి తోడుగా ఉంటాడు

## 93. బహుదైవారాధకులు వట్టి భ్రమలను అనుసరించేవారే.

10-66 : ఆకాశములో, భూమిలో ఉన్న వారందరూ అల్లాహ్‌వారేనన్న సంగతి బాగా తెలుసుకోండి. అల్లాహ్‌ను వదిలి ఇతరత్రా భాగస్వాములను పూజించే వారు దేన్ని అనుసరిస్తున్నట్లు? వారు నిరాధారమైన ఊహలను అనుసరిస్తున్నారు. వారు అంచనాలపై ఆధారపడుతున్నారు.

## 94. భూమ్యాకాశాలలో రేయింబవళ్ళు దైవభీతివరులు మాత్రమే ఎరుగుదురు

10-6 : నిస్సందేహముగా భూమి ఆకాశములో దేవుడు సృష్టించిన వస్తువులన్నీటి లోను రేయింబవళ్ళు ఒక దాని తర్వాత ఒకటి రావడం జరుగుతున్నది. దైవ భీతికలవారికి ఇందులో సూచనలు ఉన్నాయి.

## 95. "గ్రంథ జ్ఞానమును వక్రీకరిస్తే నాకు కూడా శిక్ష తప్పదు" అంటున్నాడు మహాజ్ఞాని జిబ్రయేలు వారు.

10-15 : వారి ముందు స్పష్టమైన మా వాక్యములను చదివి వినిపించినప్పుడు మా వాక్య భావములను ఏకీభవించలేక మా మీద నమ్మకము లేనివారు "ఇది తప్పు వేరొక ఖుర్‌ఆన్‌ను తీసుకురా, లేదా ఇందులో కొంత సవరణ చెయ్యి" అంటారు. "ఓ ప్రవక్తా! వారికి చెప్పు నా తరపున ఇందులో సవరణ చేసే అధికారము నాకే మాత్రము లేదు నా వద్దకు వాణి పంపబడే దానిని నేను ఉన్నది ఉన్నట్లు అనుసరించేవాడిని మాత్రమే" ఒకవేళ నేను గనక ప్రభువుపట్ల అవిధేయతకు పాల్పడినట్లయితే ఒక మహాదినమున విధింపబడే శిక్షకు భయపడుతున్నాను.

### 96. సత్య జ్ఞానమును మంత్రజాలము అంటారు, అజ్ఞానులు

10-76 : మా వద్ద నుండి వారికి సత్యమైన నిదర్శనముగా జ్ఞానము వచ్చినప్పటికీ వారు ఇది పచ్చి మంత్రజాలము అన్నారు.

10-77 : "ఏమిటీ? సత్యముతో కూడుకున్న నిదర్శనము మీ వద్ద కు వచ్చిన తర్వాత దానిని గురించి ఇలాంటి మాటలను అంటారా? ఇది మంత్రజాలమా? మంత్ర జాలము చేసే వారు సఫలీకృతులు కాలేరు" అని మూసా చెప్పారు.

### 97. సృష్ట్యాదిలో మానవ జాతి అంతా ఒకే సంఘము, ఆ తర్వాతే చీలికలు

10-19 : మొదటిలో జనులంతా ఒకే సంఘముగా ఉండేవారు తరువాత వారు విభేదించుకున్నారు. నీ ప్రభువు తరపు నుండి ముందుగానే ఈ విషయము ఎప్పుడో తేల్చివేయబడింది.

### 98. ప్రతి సమాజమునకు ఒక ప్రవక్త

10-47 : ప్రతి సమాజానికి ఒక ప్రవక్తయున్నాడు కాబట్టి వారి ప్రవక్త వారి వద్ద కు వచ్చినప్పుడు వారి వ్యవహారములో న్యాయబద్దముగా తీర్పు చేయబడుతుంది వారికి ఎలాంటి అన్యాయము జరుగదు.

### 99. దైవధర్మమును కాలక్షేపముగా చేస్తే వానిపట్ల దేవుడు కూడా విస్మరిస్తాడు

7-51 : వీరు ఇహలోకములో నా ధర్మమును ఆటగా, తమాషాగా, కాలక్షేపముగా తీసుకున్నారు ఇహలోక జీవితము వారిని మోసానికి గురి చేసింది కాబట్టి వారు ఈనాటి సమావేశాన్ని మరచినట్లే నేను చెప్పిన ఆయతులలోని సూచనలను త్రోసిపుచ్చినట్లే ఈ రోజు మేము కూడా వీళ్ళను విస్మరిస్తాము.

15-29, 30 : నేను అతన్ని పూర్తిగా తయారు చేసి అతనిలో నా ఆత్మను ఊదినప్పుడు మీరంతా అతని ముందు సాష్టాంగపడండి.

### 100. విశ్వపతి అయిన దైవాన్ని వదిలి ఇతరులను ఆరాధిస్తున్నావా ! నీ జుట్టు ఆయన చేతిలోనే ఉంది

11-56 : నేను కేవలం అల్లాహ్‌నే నమ్ముకున్నాను. ఆయన నాకు ప్రభువే, మీ

అందరికీ ప్రభువే. ప్రతి ప్రాణి యొక్క జుట్టు ఆయన చేతిలోనే ఉంది. నిశ్చయముగా నా ప్రభువు సన్మార్గమున ఉన్నాడు.

## 101. దేవతారాధకులు వట్టి మిథ్యాచారులు

10-66 : అల్లాహ్‌ను వదలి ఇతరత్రా దేవతలను దేవునికి సమానముగా పూజించేడి వారు నిరాధారమైన ఊహలను అనుసరిస్తున్నారు అంచనాలపై ఆధారపడుచున్నారు.

## 102. తమను తాము వంచించుకునే వారు కఠిన శిక్షకు అర్హులు

6-123 : ఇదే విధముగా మేము ప్రతి పట్టణంలోనూ అక్కడ సర్దారులను అపరాధములు చేసేవారిగా వారిని చేసాము అక్కడ వారు తమ పన్నాగములను పన్నుచున్నారు. అయితే వాస్తవముగా తమకు తెలియకుండానే తమను తాము వంచించుకుంటున్నారు కాని వారికి ఆ సంగతి తెలియదు.

6-124 : "వారి వద్దకు ఏదైనా దేవునివాక్యము ఇలా చేయండి" అని వచ్చినప్పుడు దైవ ప్రవక్తలకు ఇవ్వబడినదే మాకు ఇవ్వబడనంతవరకు మేము విశ్వసించేది లేదు అని వారు అంటారు తన జ్ఞానమును ఎవరికి అందజేయాలో దేవునికి బాగా తెలుసు తన ప్రవక్తను ఎవరిని చేయాలో ఎవరిని చేయకూడదో దేవునికి బాగా తెలుసు అతిత్వరలోనే దేవునివద్ద నుండి పరాభవమును పొందుతారు తమ దుష్టపన్నాగాలకుగానూ కఠినాతి కఠినమైన శిక్షని అనుభవిస్తారు.

## 103. స్వర్గం కోసం ఇతరులను హతమార్చితే మూడు పాయలుగా ఉన్న నరకం తథ్యం

55 - (45 to 72)

55-45 : మీరు మీ ప్రభువు యొక్క ఏ ఏ అనుగ్రహాలను తిరస్కరిస్తారు.

55-46 : నీ ప్రభువు ఎదుట నిలబడి ఉండాలనే భయము కల్గినవారికి (భక్తి కాదు) రెండు తోటలు ఉంటాయి

55-48 : అవి రెండు శాఖోపశాఖలుగా విస్తరించి ఉంటాయి

55-50 : ఆ రెండు తోటలలోనూ రెండు సెలయేర్లు ప్రవహిస్తూ ఉంటాయి.

55-52 : ఆ రెండు తోటలలోనూ ప్రతి పండు రెండేసి రకములుగా ఉంటాయి.
55-54 : స్వర్గ వాసులు దళసరి పట్టువస్త్రములు ధరించి, అత్తరు పరుపులపై దిండ్లకు ఆనుకొని దర్జాగా ఆసీనులై ఉంటారు.
55-56 : వారి మధ్య చూపులు క్రిందకు వాలి ఉండే అందమైన స్వర్గ కన్యలు ఉంటారు. వీరిని పూర్వం ఏ మానవుడు గానీ ముట్టుకొని ఉండడు.
55-58 :- ఆ స్వర్గ కన్యలు అందాలలో కెంపులు పగడాల మాదిరి ఉంటారు.
55-62 : ఆ రెండు తోటలే కాకుండా మరి రెండు తోటలు ఉన్నాయి.
55-64 : ఆ రెండుతోటలు గుబురుగా ముదురు ఆకుపచ్చ రంగుగా ఉంటాయి.
55-68: ఆ రెండింటిలోనూ పండ్లూ ఖర్జూరాలు దానిమ్మ పండ్లు పుష్కలముగా ఉంటాయి.
55-70 : ఆక్కడ సౌశీల్యవంతులు, సౌందర్యవతులు అయిన స్త్రీలు ఉంటారు.
55-72 : గుడారాలలో సురక్షితంగా ఉంచబడిన తెల్లని సుందరాంగులు కూడా ఉన్నారు.

56- (18 to 37)

56-18 : వారు గిన్నెలు, కూజాలు, గ్లాసులు పట్టుకొని మధువును నింపుకొని తిరుగుతూ ఉంటారు.
56-19 : మధుపానము వలన తలనొప్పి రావడం కానీ, బుద్ధి తికమక కావడం కానీ ఉండదు
56-20 : వారు మెచ్చిన పండ్లూ ఫలాలుకాక ఇంకా,
56-21 : వారు ఇష్టపడిన పక్షుల మాంసము కూడా ఉంటుంది.
56-22 : వారి కొరకు పెద్ద పెద్ద కన్నులు కల సుందరాంగులు ఉంటారు.
56-23 : ఆ ఆడవారు దాచిపెట్టబడిన స్వచ్ఛమైన ముత్యాల్లా ఉంటారు.
56-28 : వారు ముండ్లు లేని రేగు చెట్ల మధ్యలో ఉంటారు.
56-29 : ఇంకా ఒకదానిపై ఒకటి పేరుకున్న అరటి గెలలు.
56-30 : సుదూరముగా విస్తరించి యున్న నీడలు.
56-31 : ప్రవహించే నీళ్ళు.
56-32 : పుష్కలమైన పండ్ల ఫలాల మధ్య
56-34 : ఎత్తైన పరుపుల మధ్య హాయిగా ఉంటారు.

56-35 : మేము వారి భార్యలను ప్రత్యేకముగా ప్రభావింపజేశాము.

56-36 : మరి వారిని కన్యలుగా చేసాము.

56-37 : వారు మనసైన వారై సమ వయస్కులై ఉంటారు.

77-29 : మీరు ధిక్కరిస్తూ ఉన్న ఆ నరకం వైపునకే పొండి.

77-30 : మూడు పాయలుగా యున్న ఆ నీడ(నరకం) వైపునకే నడవండి.

**భగవద్గీత: రాజవిద్యా రాజగుహ్య యోగము అధ్యాయము, 21వ శ్లోకము**

శ్లో॥ *తేతం భుక్త్వా స్వర్గలోకం విశాలం క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి ।*
*ఏవం త్రయీధర్మ మనుప్రపన్నా గతాగతం కామకామా లభన్తే ॥*

భావము : స్వర్గలోకములో సుఖములను అనుభవించిన తర్వాత నరకలోకమునకు వచ్చుచుందురు. ఈ విధముగా మూడు గుణముల కోర్కెలు గలవారికి మూడు గుణ కర్మల వలన అశాశ్వతమైన సుఖములు లభించుచుండును.

## 104. నరక పాలకులు - 19 మంది దేవదూతలు

74-30 : దానిపై పందొమ్మిది మంది దేవదూతలు నియమింపబడియున్నారు.

74-31 : మేము నరక పాలకులుగా దేవదూతలను మాత్రమే ఉంచాము ఇంకా అవిశ్వాసులను పరీక్షించడానికి మేము 19 మందిని మాత్రమే నిర్ధారించినాము. గ్రంథవహులకు నమ్మకము కలుగడానికి, విశ్వాసులు తమ విశ్వాసములో మరింత ముందుకు పోవడానికి, గ్రంథములోని విషయములను విశ్వసించిన వారు సంశయానికి గురికాకుండా ఉండడానికి మేము ఇలా చేసాము ఇంకా హృదయాలలో రోగమున్నవారికి, అవిశ్వాసులకు ఈ 19 దృష్టాంతము ద్వారా దేవుడు ఏమి చెప్పదలిచాడో చెప్పడానికి కూడా మేము ఈ విధముగా చేశాము. ఈ విధముగా దేవుడు తానూ కోరిన వారికి సన్మార్గమును చూపిస్తాడు దేవుని సైన్యాలను దేవుడు తప్ప ఇతరులు ఎవ్వరు తెలియరు, తెలియలేరు. ఈ నరక వృత్తాంతము మానవ మాత్రుల బోధనార్థము ప్రస్తావించబడినది.

## 105. జ్ఞానంపట్ల శ్రద్ధ వహించు - అవగాహనా బాధ్యత మాదే

75-18 : మేము దీనిని (గ్రంథమును) పఠించినప్పుడు నీవు ఆ పారాయణాన్ని శ్రద్ధగా అనుసరించి వినుము.

<u>75-19 :</u> ఇక దాని భావమును విడమరచి చెప్పే బాధ్యత మా పైనే ఉంది.

**106. సుఖాలు కలిగితే పొగిడే మనిషి, కష్టాలు వస్తే దైవాన్ని నిందిస్తాడు**

<u>89-15 :</u> మనిషి పరిస్థితి ఎలాంటిదంటే అతని ప్రభువు అతన్ని పరీక్షించదలచి అతనికి గౌరవ మర్యాదలను, అనుగ్రహ భాగ్యాలను ప్రసాదించినప్పుడు అతడు ఉబ్బిపోయి "నా దేవుడు నన్ను ఐశ్వర్యవంతుడిని చేశాడు" అని అంటాడు.

<u>89-16 :</u> దేవుడు అతన్ని పరీక్ష నిమిత్తము అతని సంపాదనను తగ్గిపోవునట్లు చేసినప్పుడు అయ్యో! నా దేవుడే నన్ను అవమానమునకు గురిచేశాడు అని వాపోతాడు.

**107. జ్ఞాపకము దైవానిదే. గుట్టు రట్టు దైవానికి సకలం ఎరుకే**

<u>87-6 :</u> మేము నిన్ను గ్రంథమును చదివిస్తాము, మరి నీవు దానిని మరువలేవు.

<u>87-7 :</u> అయితే దేవుడు తలచినది మాత్రము మరువగలవు, ఆయన బయటికి చెప్పేదానిని చెప్పకుండా లోపలే పెట్టుకున్న విషయములనూ పూర్తిగా ఎరిగినవాడు.

**108. భౌతికవాదులు - దైవ శాపగ్రస్తులు, దూతలు కూడా శపిస్తారు**

<u>2-161 :</u> నిశ్చయముగా ఎవరైతే సత్య తిరస్కారులై అవిశ్వాసానికి పాల్పడితే, అదే అవిశ్వాసములోనే చనిపోతే, అటువంటి వారిపై దేవుని యొక్క శాపము ఉంటుంది మరియు దేవదూతల శాపమూ, మనుషులందరి శాపమూ ఉంటుంది.

**109. జనన మరణాలు ఎన్ని పొందినా చిట్టచివరికి అల్లాహ్‌యే గమ్యం**

<u>2-46 :</u> చివరికి అందరూ తమ ప్రభువైన దేవున్ని కలుసుకోవలసిందేనని , ఆయన వైపునకే మరలి పోవాల్సి ఉందని వారు నమ్ముతారు.

<u>10-56 :</u> ఆయనే జీవన్మరణాలను ఇచ్చేవాడు, మరియు మీరంతా ఆయన వైపునకే మరలింపబడుతారు.

<u>**29-57 :**</u> ప్రతి ప్రాణి చావును చవి చూస్తుంది ఆ తరువాత మీరందరూ ఆయన వైపునకే మరలింపబడుతారు.

<u>**32-11 :**</u> వారితో ఇలా అను! మీ పై నియమింపబడిన మృత్యుదూత మీ ప్రాణము తీస్తాడు. ఆ తరువాత మీరు మీ ప్రభువు వద్దకు మరలింపబడుతారు.

<u>**50-43 :**</u> నిశ్చయముగా మేమే జీవనమిచ్చేవారము మరియు మరణింపజేసేవారము. మరి మీ అందరి మరలింపు మా వైపునకే జరుగుతుంది.

### 110. మత ధర్మాలన్నీ వదలి చివరికి దైవధర్మం స్వీకరించాల్సిందే

<u>**3-83 :**</u> ఆకాశములోనూ, భూమిలోనూ ఉన్నవారంతా తమకు ఇష్టం ఉన్నా ఇష్టం లేకపోయినా దేవునికి విధేయులై ఉన్నారు. మీరు దేవుని ధర్మమును కాకుండా మరో ధర్మాన్ని అన్వేషిస్తున్నారా? చివరికి వారంతా దేవుని వైపుకే మరలింప బడుతారు.

### 111. అన్య (మత) ధర్మాన్ని ఆచరిస్తే పరలోకము దూరమే

<u>**3-85 :**</u> ఎవరైనా దేవుని ధర్మము కాకుండా మరో ధర్మాన్ని ఆచరిస్తే అతని ధర్మము స్వీకరించబడదు. అలాంటి వ్యక్తి పరలోకములో నష్టపోయిన వారిలో చేరిపోతాడు.

### 112. నిజ దైవాన్ని ఆరాధిస్తే పాప పుణ్యములు తొలగుతాయి

<u>**11-114 :**</u> దినము యొక్క రెండు అంచులలోనూ నమాజ్‌ను స్థాపించు. రాత్రి ఘడియలలో కూడా నిశ్చయముగా పుణ్యకార్యములు, పాపకార్యములను దూరం చేస్తాయి. హితబోధ గ్రహించగలిగితే వారికి ఇదొక హితోపదేశము.

### 113. జ్ఞానం మార్గదర్శక జ్యోతి, గ్రంథజ్ఞానం - అతివాదులకు గిట్టదు

<u>**22-8 :**</u> మరికొంతమంది జ్ఞానమును కానీ, మార్గదర్శకత్వమును కానీ, జ్యోతిర్మయమైన గ్రంథమును గానీ, లేకుండానే దేవుని విషయములో అతివాదము చేయుచుందురు.

### 114. ప్రవక్త మరణిస్తే మిగతావారు బ్రతికుంటారా ?

**21-34 :** ఓ ప్రవక్తా ! నీకు పూర్వము మేము ఏ మానవుణ్ణి శాశ్వితముగా జీవించి ఉండేటట్లుగా చేయలేదు. ఒకవేళ నీవు చనిపోతే వాళ్లు మాత్రము శాశ్వతముగా బ్రతికి ఉంటారా ఏమిటీ?

### 115. మన చావు పుట్టుకలన్నీ ప్రకృతి ద్వారానే దేవుడు కల్పిస్తాడు

**20-55 :** ప్రకృతి నుంచే మిమ్ములను మేము సృష్టించాము. మళ్లీ ప్రకృతిలోనికే మిమ్ములను చేరుస్తాము. మరి ప్రకృతి నుండే మరోసారి మిమ్ములందరినీ పుట్టిస్తాము.

**45-26 :** ఓ ప్రవక్తా ! వారికి చెప్పు, దేవుడే మిమ్ములను బ్రతికిస్తున్నాడు తర్వాత ఆయనే మిమ్ములను చంపుచున్నాడు. ఆ తరువాత దేవుడే మిమ్ములను ప్రళయ దినాన సమీకరిస్తాడు. ఇందులో సందేహానికి తావే లేదు. కానీ చాలా మంది ఈ విషయమును తెలుసుకోలేకున్నారు.

### 116. మృతభూమికి జీవం పోసేవాడు దేవుడే

**16-65 :** దేవుడు ఆకాశము నుండి నీళ్లను కురిపించి దానిద్వారా భూమి చచ్చిపోయిన తర్వాత దానిని తిరిగి బ్రతికిస్తున్నాడు. వినేవారి కొరకు దీనిలో నిదర్శనము ఉంది

**57-17 :** బాగా తెలుసుకోండి. భూమి మృతి చెందిన తర్వాత దేవుడే దానిని తిరిగి బ్రతికిస్తున్నాడు. మీరు అర్థం చేసుకునేందుకు మేము ఈ సూచనను విడమరచి చెప్పాము.

### 117. దేవతలకు (జిన్నాతులకు) ఆచరణీయమైనది ఖుర్ఆన్

**46-30 :** వారిలా అన్నారు. "ఓ నా జాతి ప్రజలారా! మూసా తర్వాత అవతరింప జేసిన గ్రంథమును మేము విన్నాము. అది తనకు పూర్వం ఉన్న గ్రంథములన్నీటినీ ధృవీకరిస్తుంది.'' ఇంకా అది సత్యము, ధర్మము వైపునకు నేరుగా దారి చూపుతున్నది.

### 118. మనుషులు ఆరాధించబట్టే జిన్నాతులకు మరింత పొగరు

**72-6 :** అసలు విషయమేమిటంటే కొందరు మనుషులు కొందరు జిన్నాతులను ఆరాధించేవారు కలరు. ఈ కారణముగా జిన్నాతుల పొగరు మరింత పెరిగి పోయింది.

### 119. స్త్రీ, పురుషులు ఎవరికైనా వారి పుణ్యమే స్వర్గప్రాప్తి, పాపమే నరక ప్రాప్తి

**40-40 :** ఎవడైనా పాపానికి పాల్పడితే వానికి సరిసమానమైన పాపఫలమే వానికి లభిస్తుంది. మరెవరైనా పుణ్యకార్యములను చేస్తే అతడు పురుషుడైనా, స్త్రీ అయినా వారంతా స్వర్గంలోకి ప్రవేశిస్తారు. వారక్కడ లెక్కలేనంత ఉపాధిని పొందుతారు.

### 120. సంతానప్రాప్తి దైవము చేతుల్లోనే

**42-49 :** భూమి, ఆకాశముల సామ్రాజ్యము దేవునిదే. ఆయన అనుకున్నది సృష్టిస్తాడు. తాను అనుకున్న వారికి ఆడపిల్లలను ఇస్తాడు. తాను అనుకున్న వారికి మగపిల్లలను ఇస్తాడు.

**42-50 :** లేదా వారికి మగపిల్లలను, ఆడపిల్లలను కలిపి ఇస్తాడు మరి తాను కోరిన వారిని సంతానహీనులుగా చేసేస్తాడు. ఆయన మహా జ్ఞాని, సంపూర్ణ అధికారం కలవాడు.

### 121. ప్రాణము పోసేది, ప్రాణము తీసేది ఆయనే

**15-23 :** ప్రాణము పోసేది, ప్రాణము తీసేది కూడా మేమే. చివరికి వారసులు కూడా మేమే.

**50-43 :** మేము బ్రతికిస్తున్నాము, మేమే చంపుతున్నాము. ఎట్టకేలకు మా వైపునకే మరలి రావలసియున్నది.

### 122. దేవునికి భార్యే లేనప్పుడు సంతానము ఎలా కలుగుతుంది?

**6-101 :** ఆకాశమునూ,భూమినీ తయారుచేసిన వాడు ఆయనే. దేవునికి భార్యయే లేనప్పుడు ఆయనకు సంతానము ఎలా కలుగుతుంది? ఆయన ప్రతి వస్తువును సృష్టించాడు. ప్రతి జీవరాశినీ సృష్టించాడు. ఆయనకు ప్రతీది బాగా తెలుసు.

## 123. దేవుడు తలిస్తే అందరూ ఒక సమాజమే. పరీక్షించుటే ఆయన అభిలాష

<u>**5-48 :**</u> ఓ ప్రవక్తా! మేము నీ వైపునకు ఈ గ్రంథమును సత్యసమేతముగా అవతరింపజేశాము. ఇది (ఖుర్ఆన్) తనకన్నా ముందు వచ్చిన గ్రంథాలను సత్యమని ధృవీకరిస్తుంది మరియు వాటిని పరిరక్షించుచున్నది కాబట్టి నీవు వారి పరస్పర వ్యవహారాలపై దేవునికి అనుసరించి వ్రాసిన ఈ గ్రంథమునకు అనుగుణం గానే తీర్పు చెయ్యి. నీ వద్దకు వచ్చిన సత్యమును వీడి వారి మనోవాంఛలను అనుసరింపకు.మీలో ప్రతి ఒక్కరి కోసం ఒక విధానాన్ని, మార్గమును నిర్ధారించాము. అల్లాహ్‌యే గనక తలిస్తే మీ అందరినీ ఒకే సమాజముగా చేసి ఉండేవాడు. అయితే మీకు ఇచ్చిన దానిలో మిమ్మల్ని పరీక్షించాలన్నది ఆయన అభిలాష కాబట్టి మీరు సత్కార్యములు చేయటంలో త్వరపడండి. మీరంతా మరలిపోవలసింది దేవుని వైపుకే. ఆ తరువాత మీరు పరస్పరం విభేదించుకునే విషయాల గురించి ఆయన మీకు తన తీర్పును తెలియజేయును.

## 124. ఏ మానవమాత్రుని పై దైవ సందేశాన్ని అవతరింపజేయలేదు

<u>**6-91 :**</u> అల్లాహ్ ఏ మానవమాత్రునిపైనా ఎలాంటి విషయాన్ని అవతరింపచేయలేదు అని చెప్పగా ఈ అవిశ్వాస జనులు దేవున్ని అర్థం చేసుకోవలసిన విధంగా అర్థం చేసుకోలేదు. వారిని అడుగు మరి మూసా తెచ్చిన గ్రంథాన్ని ఎవరు అవతరింప జేసినట్లు? ఆ గ్రంథము ఒక జ్యోతి! మానవుల కొరకు మార్గదర్శకత్వం! మీరు దాన్ని వేరువేరు కాగితములుగా విభజించి చూపుతున్నారు. ఎన్నో విషయాలను దాచేస్తున్నారు మీకు గాని, మీ పెద్దలకు గానీ తెలియని ఎన్నో విషయములు ఇందుమూలముగా మీకు నేర్పబడ్డాయి. దానిని అవతరింపజేసినవాడు అల్లాహ్ యే అని చెప్పు. ఆ తరువాత వాళ్లను వారి వ్యర్థ విషయాలలోనే ఆడుకోనివ్వు.

## 125. శనివార విషయము - ప్రళయమున ప్రభువు తీర్పు

<u>**16-124 :**</u> ఎవరు శనివారము విషయములో విభేదించుకున్నారో వారికి మాత్రమే దాని విశిష్ఠత విధించబడినది. అసలు విషయమేమిటంటే నీ ప్రభువు స్వయానా ప్రళయ దినమున వారి విభేదముల పై వారి మధ్య తీర్పు చేస్తాడు.

## 126. విశ్వాసులకు, అవిశ్వాసులకు మధ్య తెర

**17-45 :** ఓ ప్రవక్తా! నీవు ఖుర్ఆన్‌ను పఠిస్తున్నప్పుడు మేము నీకు పరలోకాన్ని, నమ్మని వానికి మధ్య కనిపించని ఒక తెర వేస్తాము.

## 127. జనన మరణముల శిక్షనూ, మోక్షప్రాప్తి శుభవార్తనూ తెల్పునదే ఖుర్ఆన్

**18-2 :** ఈ గ్రంథమును సరైనదిగా తయారు చేసి ఉంచాము. తన వద్ద నుండి విధింపబడే కఠినమైన శిక్ష గురించి హెచ్చరించడానికి, మంచి పనులు చేసే విశ్వాసులకు ఉత్తమ ఫలితము ఉందని శుభవార్తలు ఇవ్వడానికి

**18-3 :** అందులో శాశ్వతముగా ఉంటారని తెలుపడానికి

## 128. బూటకపు దేవతలు కీలు బొమ్మలే, అస్వతంత్రులే

**25-3 :** వారు అల్లాహ్‌ను వదలి బూటకపు దేవుళ్లను కల్పించుకున్నారు. వారు అంటే ఆ బూటకపు దేవుళ్లు ఏ వస్తువును సృష్టించలేరు, పైగా వారు కూడా సృష్టించబడినవారే. వారు తమ స్వయానికి తగినట్లు లాభనష్టాలను చేకూర్చుకొను అధికారము లేనివారై ఉన్నారు. జీవన్మరణములు కూడా వారి చేతిలో లేవు, మరణాంతరం తిరిగి లేచే శక్తి కూడా వారి వద్ద లేదు.

**27-64 :** తొలిసారి సృష్టించిందెవరు చెప్పండి? మరి రెండవ సారి పుట్టించగల వారెవరు? భూమి, ఆకాశముల నుండి మీకు ఉపాధిని సమకూర్చేవాడెవడు? ఏమిటీ! అల్లాహ్‌తో పాటు ఇంకొక ఆరాధ్య దేవుడు కూడా ఉన్నాడా? మీరు సత్యవంతులే అయితే ఆ మేరకు మీ ప్రమాణము ఏదైనా తీసుకురండని చెప్పు.

**30-40 :** దేవుడే మిమ్ములను సృష్టించాడు. మీకు ఉపాధి కల్పించువాడు ఆయనే. మిమ్ములను చంపువాడు. ఆ తరువాత మిమ్ములను బ్రతికిస్తాడు. చెప్పండి! ఈ పనులలో దేనినైనా చేయువాడు మీరు కల్పించిన భాగస్వాములలో ఎవరైనా ఉన్నారా? వారు కల్పించే దేవతల నుండి దేవుడు ఎంతో పవిత్రుడు, ఉన్నతుడు.

**31-13 :** లుఖ్మాన్ తమ కుమారుడికి హితబోధ చేయుచూ ఇలా అన్నాడు "ఓ నా ముద్దుల పుత్రుడా! దేవునికి భాగస్వాములను కల్పించకు. దేవునికి భాగస్వాములను కల్పించడము నిస్సందేహముగా ఘోరమైన అన్యాయమగును."

### 129. మొదట ఇద్దరు ప్రవక్తలు పంపబడగా వారికి అండగా మూడవ ప్రవక్త

<u>**36-14 :**</u> మేము వారివద్దకు ఇద్దరిని (ఇద్దరు ప్రవక్తలను) పంపగా మొదట ఆ ఇద్దరినీ వారు ధిక్కరించారు తరువాత ఆ ఇద్దరికీ అండగా మూడవవానిని కూడా పంపాము అప్పుడు ఆ ప్రజలతో మేము మీ వద్దకు ప్రవక్తలుగా పంపబడ్డాము అని ముగ్గురూ చెప్పారు.

<u>**36-15 :**</u> దానికి వారు మీరు కూడా మాలాగే మానవ మాత్రులే కదా! కరుణామయుడైన దేవుడు అసలు దేనినీ అవతరింపజేయలేదు. మిమ్ములను ప్రవక్తలుగా పంపలేదు మీరు చెప్పేదంతా పచ్చి అబద్ధము.

### 130. భూమ్యాకాశములు సమస్తము ఎరిగినవాడు అల్లాహ్‌యే

<u>**20-6 :**</u> ఆకాశములో, భూమిలో ఆ రెండింటి మధ్యన, ఇంకా నేల అడుగు భాగములో ఉన్న ప్రతీదీ ఆయనదే.

<u>**20-7 :**</u> నువ్వు మాటలు బిగ్గరగా పలికినా, మెల్లిగా పలికినా అతి గోప్యముగా విన్నవించుకున్న ప్రతీదీ ఆయనకు తెలుసు.

<u>**67-13 :**</u> మీరు మీ మాటలను రహస్యముగా మెల్లిగా పలికినా, బిగ్గరగా పలికినా దేవునికి తెలియకుండా ఉండవు. నిశ్చయముగా ఆయన మీ గుండెలలోని గుట్టును ఎరిగినవాడు.

<u>**67-14 :**</u> ఏమిటీ ? మిమ్ములను పుట్టించిన ఆయనే మీ గుట్టును ఎరుగకుండా ఉంటాడా? ఆయన సూక్ష్మగ్రాహి, సర్వాన్ని కనిపెట్టుకుని ఉన్నవాడు.

### 131. దేవుడు దేవదూతలలో, మానవులలో సందేశహరులుగా ఎంపిక చేసుకుంటాడు

<u>**22-75 :**</u> అల్లాహ్ యే దైవదూతల నుండి, మానవుల నుంచి తన సందేశహరులను ఎంపిక చేసుకుంటాడు. నిశ్చయముగా దేవుడు అంతా వింటాడు. అన్నీటినీ చూస్తాడు.

<u>**6-105 :**</u> ఈ విధముగా మేము సూచనలను విభిన్న కోణముల నుంచి విశదీకరిస్తూ ఉంటాము

'నీవు ఎవరి వద్దనో పాఠాలు నేర్చుకున్నావు'అని వారు చెప్పేటందుకు గాను మేము ఇలా చేస్తాము.

**6-106 :** ఓ ప్రవక్తా ! నీవు మాత్రము నీ ప్రభువు తరపునుంచి నీ వద్దకు వహీ ద్వారా పంపబడుతున్న విధానాన్ని అనుసరిస్తూ ఉండు. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవము లేదు. అజ్ఞానులను పట్టించుకోవద్దు.

దేవుడు (అల్లాహ్) సృష్ట్యాదిలో తన జ్ఞానమును శాశ్వతముగా భూమి మీద ఉండునట్లు ఆకాశవాణి నుండి జ్ఞానమును చెప్పించాడు. ఆ దినము సూర్యున్ని ఎన్నుకొని సూర్యునికి తన జ్ఞానమును మొట్టమొదట ఆకాశ శబ్దము ద్వారా తెలియజేశాడు. ఆ విధముగా మొదట బయటపడిన జ్ఞానము శాశ్వతముగా భూమి మీద నిలిచిపోయినది. తర్వాత ద్వాపరయుగములో ధర్మములు అధర్మములుగా మారినప్పుడు కృష్ణుడు, సృష్ట్యాదిలో చెప్పిన జ్ఞానమునే చెప్పుచున్నాను విను! అని అర్జునునికి వాణి ద్వారా వచ్చిన జ్ఞానమునే చెప్పాడు. తర్వాత అదే సృష్ట్యాది లో చెప్పిన జ్ఞానమే బైబిలుగా చెప్పబడినది.సృష్ట్యాది లో వాణి ద్వారా వచ్చిన జ్ఞానమునే జిబ్రయేల్ ముహమ్మద్ (స.అ.స) ప్రవక్త గారికి చెప్పడము జరిగినది.

సృష్ట్యాదిలో వచ్చిన జ్ఞానము నేడు మూడు దైవగ్రంథముల రూపములో యున్నది. మూడు దైవగ్రంథములు వేరు వేరుగా కనిపించినా ,వేరు వేరు మతముల గ్రంథములనిపించినా, వాటిలో ముఖ్య సారాంశము సృష్ట్యాది లో చెప్పిన జ్ఞానమే ఉన్నది. మూడు దైవగ్రంథములలోని వహీ జ్ఞానమునకు కొంత మార్పులు ,చేర్పులు ఉన్నా, వాటిని ప్రక్కన పెట్టి, ఈ సృష్టిని, సృష్టిలోని సమస్త జీవరాశులను, మానవులను సృష్టించిన ఆ దేవుడు ఒక్కడే అయినప్పుడు ఆ దేవుని జ్ఞానము కూడా సమస్త మానవులకు ఒకటే అన్న విశాల దృక్పథంతో చూడగలిగితే, సృష్ట్యాది లో దేవుడు చెప్పిన జ్ఞానము మూడు గ్రంథములలో ఉన్నట్లు తెలియుచున్నది. సృష్ట్యాదిలో చెప్పిన జ్ఞానము ఇప్పటి వరకు రావడానికి కారణము కలదు. మొదట చెప్పిన జ్ఞానములో జీవమున్నది. దానినే జ్యోతి అనవచ్చును.ఆ జ్యోతి ఆరిపోకుండా శాశ్వతముగా ఉండుటకు అది సిద్ధాంతముతో చెప్పబడినది. సిద్ధాంతము అంటే శాసనము అని అర్థము, శాసనము ఎప్పటికి శాశ్వతముగా ఉండునది గావున,

దేవుడు చెప్పినది సిద్ధాంత జ్ఞానమైనందున అది జ్యోతితో కూడుకొన్నదై ఉన్నది. ఆ సిద్ధాంతము మూడు దైవగ్రంథములలో ఈ క్రింది విధముగా కలదు.

**భగవద్గీత : పురుషోత్తమప్రాప్తి యోగము అధ్యాయము, 16, 17వ శ్లోకములు**

*16వ.శ్లో॥* *ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవచ ।*
*క్షరః స్సర్వాణి భూతాని కూటస్థోక్షర ఉచ్యతే ॥*

<u>భావము</u> : లోకములోని పురుషులలో క్షరుడు, అక్షరుడు అను రెండు రకముల పురుషులు కలరు. క్షరుడు సర్వ జీవరాసుల శరీరములో జీవునిగా ఉన్నాడు.అక్షరుడు క్షరునితో కలిసి ఉన్నాడు.

*17వ.శ్లో॥* *ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మే త్యుదాహృతః ।*
*యో లోక త్రయ మా విశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః ॥*

<u>భావము</u> : ఇద్దరు పురుషులకంటే ఉత్తముడైన పురుషుడు వేరొకడు కలడు. అతడే పరమాత్మ అని పిలువబడుచున్నాడు. అతడే ముల్లోకములందు వ్యాపించి నాశనము లేని వాడై సర్వ ప్రపంచమునకు అధిపతిగా, దేవునిగా ఉన్నాడు.

**మత్తయి సువార్త 28 వ అధ్యాయము 19 వ వచనము :**

సకల జాతి జనులకు పితా, పుత్రా, పవిత్రాత్మ నామమున జ్ఞానస్నాన మొసగుచూ, వారిని నా శిష్యులను చేయుడు.

**అంతిమ దైవగ్రంథము (ఖురాన్)లో సూరా ఖాఫ్, ఆయత్ 21**

<u>50-21</u> :- ప్రతి వ్యక్తీ తన వెంట తనను తీసుకువచ్చే వాడొకడు, సాక్ష్యమిచ్చే వాడు ఒకడు ఉన్న స్థితిలో హాజరౌతాడు.
<u>50-21</u> :- ప్రతి ప్రాణి ఒక తోలేవాడితో మరొక సాక్ష్యమిచ్చే వాడితో సహా వస్తుంది.

**132. దేవుని దగ్గర నుండి స్పష్టమైన నిదర్శనము వచ్చేసింది! (బుర్హాన్)**

<u>4-174 :</u> ప్రజలారా! మీవద్దకు మీ దేవుని తరపు నుండి స్పష్టమైన నిదర్శనము (బుర్హాన్) వచ్చేసింది. ఇంకా మీ వద్దకు స్పష్టమైన జ్యోతిని పంపాము.

## 133. పూర్వపు ప్రవక్తలు ధిక్కారానికి గురైనారు

<u>3-184 :</u> ఇంతగా బోధించినప్పటికీ వారు నిన్ను ధిక్కరిస్తే నీకు పూర్వము కూడా స్పష్టమైన నిదర్శనాలను (సిద్ధాంత బోధనలను) సహీఫాలను (పైన ఆకాశము నుండి వచ్చిన జ్ఞానమును) జ్యోతిర్మయ గ్రంథమును తీసుకు వచ్చిన ప్రవక్తలు కూడా అటువంటి ధిక్కారానికి గురి అయ్యారు.

## 134. దైవ తిరస్కార పరిహాసమాటలకు దూరంగా ఉండు

<u>4-140 :</u> దేవుడు తన గ్రంథములో ఇదివరకే మీ వద్దకు ఈ ఆజ్ఞను అవతరింపజేశాడు. ఎవడైనా దేవుని వాక్యములను తిరస్కరిస్తూ, పరిహాసమాడుచున్నట్లు మీరు విన్నట్లైతే వారు ఆ మాటలను విడిచిపెట్టి వేరే మాటలు మాట్లాడటము మొదలు పెట్టనంత వరకు ఆసమూహములో వారితో కలిసి కూర్చోకండి. ఒకవేళ మీరు కూడా ఆ సమయములో వారిలాంటి వారుగానే పరిగణింపబడుతారు దేవుడు నిశ్చయముగా అవిశ్వాసులందరినీ నరకములో ప్రోగు చేయనున్నాడు.

## 135. ఆయనే ఆద్యంతుడు, రహస్యము, బాహ్యము ఆయనే సర్వజ్ఞుడు. సర్వమునకూ అధిపతి

<u>57-3 :</u> ఆయనే మొదటివాడు ఆయనే చివరివాడూ ఆయనే నిగూడమూ ఆయనే బాహ్యమూ ఆయనే ప్రతీది తెలిసినవాడు

<u>57-4 :</u> ఆయనే భూమి, ఆకాశాలనూ ఆరు రోజులలో సృష్టించాడు తరువాత సింహాసనాన్ని అధిష్టించాడు. భూమిలోపలికి పోయేది అందులో నుంచి బయటకు వచ్చేది ఆకాశము నుండి క్రిందకి దిగేది ఆకాశములోనికి ఎక్కేది అంతా ఆయనకు బాగా తెలుసు. మీరు ఎక్కడ ఉన్నా మీతోనే ఆయన ఉన్నాడు మరి మీరు చేసే పనులన్నీటినీ దేవుడు చూస్తూనే ఉన్నాడు.

## 136. భూమ్యాకాశముల సృజనకర్త

<u>4-132 :</u> ఆకాశములో, భూమిలో ఉన్న వస్తువులన్నీ దేవుని ఆధీనములోనే ఉన్నాయి. కార్యనిర్వాహకారిగా అల్లాహ్‌యే గలడు.

**<u>20-6 :</u>** ఆకాశములో, భూమిలో  రెండింటికి మధ్యన ఇంకా నేల అడుగు భాగమున ఉన్న ప్రతీది ఆయనదే.

**<u>22-64 :</u>** భూమి,ఆకాశములో ఉన్న సమస్తమూ ఆయనదే నిశ్చయముగా దేవుడు  ఏ అక్కరా లేనివాడు, ప్రశంసనీయుడు.

**<u>26-24 :</u>** మీరు నమ్మగలవారే అయితే వినండి ఆయన ఆకాశములకు, భూమికి వాటి మధ్య ఉన్న సమస్త వస్తువులకు అధిపతి.

**<u>27-25 :</u>** ఆకాశములోనూ, భూమిలోనూ నిక్షిప్తమై ఉన్న సమస్త వస్తువులనూ వెలికి తీసేవాడు. మీరు గోప్యముగా ఉంచే మరియు బహిర్గతము చేసే విషయాలన్నీ తెలిసినవాడైనా అల్లాహ్‌కు వారు సాష్టాంగపడవలసింది కానీ వారలా చేయుటలేదు.

**<u>30-25 :</u>** ఆయన సూచనలలో ఇది కూడా ఉంది. భూమి, ఆకాశములు ఆయన ఆదేశముతోనే నెలకొని ఉన్నాయి మరి ఆయన మిమ్ములను పిలవగానే ఒక్క పిలుపు పైనే మీరంతా భూమిలో నుంచి బయటికి వస్తారు.

**<u>30-26 :</u>** ఆకాశములో, భూమిలో ఉన్న ప్రతి వస్తువు ఆయనదే అన్నీ ఆయన ఆజ్ఞకే లోబడి ఉన్నాయి.

**<u>48-14:</u>** భూమి, ఆకాశముల సర్వాధికారము అల్లాహ్‌దే. తాను కోరిన వారిని ఆయన క్షమిస్తాడు. దేవుడు అపారముగా క్షమించేవాడు, మరియు కరుణించేవాడు.

*పంచతత్త్వములను పంచీకరించక*
*మంచియతులమన్న మాటలన్న*
*కుంచమందు గజము గ్రుడ్డు పెట్టినవిధంబు*
*అఖిల జీవసంగ ఆత్మలింగ!*

భావము :- పంచభూతములు ఒకదానితో ఒకటి కలిసి ఎలా శరీరమైనదో తెలియకనే మేము మంచి జ్ఞానులం అంటే గంపకింద ఏనుగు గ్రుడ్డు పెట్టింది అన్నట్లుండును.

## 137. రాత్రీపగళ్ళు , సూర్యచంద్రుల లెక్కల నిర్ధారణ

**<u>3-190 :</u>** నిశ్చయముగా భూమి, ఆకాశముల సృష్టిలో రేయింబవళ్ల రాకపోకలలో విజ్ఞులకు ఎన్నో సూచనలున్నాయి.

**6-96 :** ఉదయాన్ని వెలికి తీసేవాడు ఆయనే. ఇంకా ఆయన రాత్రిని విశ్రాంతి సమయముగా చేశాడు. సూర్యచంద్రుల లెక్కను నిర్ధారించాడు. ఇదంతా సర్వాధిక్యుడు మహా జ్ఞాని అయిన దేవుడు చేసిన నిర్ధారణ.

## 138. దేవుడు 'అయిపో' అంటే చాలు అయిపోతుంది

**2-117 :** భూమి, ఆకాశములను ప్రప్రథమముగా సృష్టించినవాడు దేవుడే ఆయన ఏ పని అయినా చేయ సంకల్పించుకొన్నప్పుడు దానిని 'అయిపో' అని అంటే చాలు అది అయిపోతుంది.

**36-82 :** ఆయన (దేవుడు) ఎప్పుడైనా, ఏదైనా వస్తువును చేయ సంకల్పించుకొని "అయిపో" అని ఆదేశించగానే అది అయిపోతుంది.

## 139. భూమ్యాకాశములను ఆరు రోజులలో సృష్టించాడు

**7-54 :** నిస్సందేహముగా దేవుడే మీ రాజు ఆయన ఆకాశములను, భూమిని ఆరు రోజులలో సృష్టించాడు. ఆ తర్వాత సింహాసనము పైన ఆసీనుడైనాడు. ఆయన రాత్రిని పగటి పై కప్పి వేస్తాడు అది దానిని వేగముగా వెంబడిస్తూ వస్తుంది ఇంకా ఆయన సూర్య చంద్రులను, నక్షత్రాలను తన ఆజ్ఞకు కట్టుబడి ఉండే విధంగా సృష్టించాడు. వినండి సృష్టి ప్రక్రియ ఆయన సొంతము. ఆజ్ఞాపన ఆయన సొత్తు సకల లోకాల ప్రభువైన దేవుడు అపారమైన శుభాలు కలవాడు.

**10-3 :** నిశ్చయముగా మీ రాజు దేవుడే. ఆయన ఆకాశములను, భూమిని ఆరు రోజులలో సృష్టించాడు. ఆ తర్వాత సింహాసనమును అధిష్టించాడు ఆయన సమస్త వ్యవహారాలను నిర్వహిస్తున్నాడు. ఆయన అనుమతి లేకుండా (ఆయన సమక్షములో) సిఫారసు చేయగలవాడు ఎవడూ లేడు. అటువంటి అల్లాహ్ యే దేవుడు కాబట్టి మీరు ఆయననే ఆరాధించండి ఇంత చెప్పినా మీరు గుణపాఠము గ్రహించగలరా.

**50-37 :** హృదయాన్ని కలిగియుండి లేదా శ్రద్ధ కలిగి ఉండి ఆలకించండి సావధానముగా మసులుకునే ప్రతి వ్యక్తికీ ఇందులో హితబోధ కలదు.

<u>50-38 :</u> నిశ్చయముగా మేము ఆకాశములను, భూమిని వాటి మధ్య ఉన్న అన్నీటినీ ఆరు రోజులలో సృష్టించాము మరి మాకు అలసట ఏ మాత్రమూ రాలేదు.

## 140. ప్రళయ విషయజ్ఞానము నా ప్రభువు వద్దనే ఉంది

<u>7-187 :</u> ఇంతకీ ఆ ఘడియ ఎప్పుడు వస్తుంది అని వారు నిన్ను ప్రళయ దినము గురించి అడుగుతున్నారు కదా ఆ విషయ జ్ఞానము మాత్రము నా ప్రభువు వద్దనే ఉంది. ఆ సమయము ఆసన్నమైనప్పుడు ఆయన మాత్రమే దానిని ప్రత్యక్ష పరుస్తాడు. అది ఆకాశములోను, భూమిలోనూ మహా బరువైనది అది విపత్కరమైన సంఘటనగా ఉంటుంది అది అకస్మాత్తుగానే మీ పై వచ్చి పడుతుంది అని వారికి చెప్పు నీవు పరిశోధన చేసి కనుగొనినట్లు భావించి వారు నిన్ను అడుగుతున్నారు. దాని జ్ఞానము కేవలము దేవుని దగ్గర మాత్రమే యున్నది కానీ చాలా మంది ఈవిషయాన్ని తెలుసుకోలేరు అని వారికి చెప్పు.

## 141. మా శిక్ష అన్ని వేళల్లో వచ్చి పడింది

<u>7-4 :</u> ఎన్నో జనావాసాలను మేము రూపుమాపాము. వాటిపై మా శిక్ష రాత్రి వేళలో లేక మధ్యాహ్నము వారు విశ్రమిస్తున్న సమయములోనే వచ్చిపడింది.

**భగవద్గీత సాంఖ్యయోగం - 27వ శ్లోకము :**

*శ్లో॥ జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మమృత స్యచ ।*
*తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి ॥*

**భావము :-** “పుట్టినవానికి మరణము తప్పదు. మరణించిన వానికి పుట్టుక తప్పదు. అనివార్యమైన ఈ విషయమును గురించి శోకించుట మంచిది.

## 142. తొలిసారిగా పుట్టించిన వాడే మళ్ళీ పుట్టిస్తాడు

<u>17-51 :</u> మీ మనసులకు ఎంతో కష్టమైనదిగా తోచే మరేదైనా సృష్టిగా మారినా (తిరిగి పుట్టడము జరిగినా) మిమ్ములను తిరిగి లేపేవాడు ఎవరు? అని మిమ్ములను వారు అడుగుతారు. అప్పుడు ఓ ప్రవక్తా! తొలిసారి పుట్టించినవాడే మలిసారి కూడా పుట్టిస్తాడని చెప్పు. దానికి వారు తమ తలలను ఆడిస్తూ, ఇంతకీ అది

ఎప్పుడు జరుగుతుందని అడుగుతారు అది త్వరలోనే జరుగవచ్చని వారికి సమాధానమివ్వు.

17-52 : ఆ రోజు మిమ్ములను ఆయన (దేవుడు) పిలుస్తాడు. అప్పుడు మీరు ఆయనను స్తుతిస్తూ ఆయన పిలుపుకు హాజరు పలుకుతారు. అప్పుడు మీరు కొద్ది సమయము మాత్రమే ప్రపంచములో ఉన్నామని అనుకుంటారు.

## 143. మీ పుట్టుక పూర్వోత్తరాలు (అన్ని జన్మలూ) నాకు తెలుసు

15-24 : నీకు పూర్వము సాగిపోయిన వారిని మేము ఎరుగుదుము తర్వాత వచ్చేవారిని కూడా ఎరుగుదుము.

## 144. మిమ్మల్ని పుట్టించి, జీవితాన్నిచ్చి, బుద్ధిని ప్రసాదించాము

6-122 : మృతుడుగాయున్న ఒక వ్యక్తికి మేము జీవితమును ప్రసాదించి, అతనికి జ్యోతిని ఇవ్వగా దానిని పుచ్చుకొని అతడు జనుల మధ్యన సంచరిస్తున్నాడు అలాంటి వ్యక్తి కటిక చీకటిలో కూరుకుపోయి వాటి నుండి ఏ మాత్రమూ బయట పడలేనివాడుగా ఉన్నాడు. ఇదేవిధముగా సత్యతిరస్కారులకు వారి పనులు వారికి ఎంతో అందమైనవిగా తోస్తాయి.

10-34 : ఏమిటీ! మీరు మొదటిసారి సృష్టించి రెండోసారి కూడా దానిని పునరావృతం చేసేవాడెవడైనా ఉన్నాడా అని దేవుని భాగస్వాములుగా పెట్టుకున్న వారిని అడుగు. దేవుడే తొలిసారి సృష్టిస్తాడు మలిసారి కూడా ఆయనే సృష్టిస్తాడు. మరి అలాంటప్పుడు మీరు సత్యము నుండి ఎటు కొట్టుకు పోతున్నారు.

10-56: దేవుడే ప్రాణం పోస్తాడు దేవుడే ప్రాణం తీస్తాడు మీరంతా ఆయన వద్దకే మరలింపబడుతారు.

**భగవద్గీత: విజ్ఞానయోగము అధ్యాయము, 6వ శ్లోకము**

*శ్లో॥ ఏత ద్యోనీని భూతాని సర్వాణి త్యుపధారయ ।*
*అహం కృత్స్నస్యజగత: ప్రభవ: ప్రళయస్తథా ॥*

భావము : సర్వజీవరాశులకు జన్మమును చేతనా, అచేతనా ప్రకృతులే చేయు చున్నవి. నేను వాటి పుట్టుకకు కారణభూతునిగా ఉన్నాను.

### 145. అవిశ్వాసులు దైవదూతలకు ఆడవారిపేర్లను ఆపాదిస్తారు

53-27 : పరలోకాన్ని విశ్వసించని వారు దైవదూతలకు ఆడవారి పేర్లను పెడతారు.

### 146. దేవునికి ఆడపిల్లలు - మీకు మగపిల్లలా?

17-40 : మీ ప్రభువు (దేవుడు) మీ కోసం కొడుకులను కేటాయించి తన కోసము దూతలను, కూతుళ్లుగా చేసుకున్నాడా నిశ్చయముగా మీరు చాలా పెద్ద మాట అంటున్నారు.

52-39 : అల్లాహ్ కైతే అందరూ ఆడపిల్లలు, మీకైతే అందరూ మగ పిల్లలా?

### 147. సప్తాకాశములు, నిర్ణీత గడువు - చివరికి మా వైపు గమ్యము మీరు మరచిపోయారు

23-17 : మేము మీ పై సప్తాకాశాలను సృష్టించాము. మేము సృష్టి విషయములో అజాగ్రత్తగా లేము.

30-8 : ఏమిటీ! వారు తమ పుట్టుక గురించి లోతుగా ఆలోచించడము లేదా! దేవుడు భూమి ,ఆకాశములను వాటి మధ్యనున్న సమస్తమునూ అత్యుత్తమ రీతిలో నిర్ణీత కాలము కొరకు మాత్రమే నిర్మించాడు అయితే చాలా మంది తమ ప్రభువును (దేవున్ని) కలుసుకోవాలను విషయమును మర్చిపోయారు.

67-3 : ఆయన ఏడు ఆకాశములను ఒకదానిపై ఒకటి నిర్మించాడు. నీవు ఎటుచూసినా కరుణామయుని సృష్టి ప్రక్రియలో ఎటువంటి లోపము కానలేవు. కావాలంటే మరోసారి దృష్టిని సారించి చూడు, నీకేమైనా లోపము కనిపిస్తుందేమో!

**భగవద్గీత: క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము అధ్యాయము, 18వ శ్లోకము**

శ్లో॥ *జ్యోతి షా మపి తజ్జ్యోతిః స్తమసః పరముచ్యతే ।*
*జ్ఞానం జ్ఞేయం జ్ఞాన గమ్యం హృది సర్వస్యవిష్టితం ॥*

భావము : జ్యోతులలోకెల్లా మిక్కిలి పెద్ద జ్యోతి అగుచు, ప్రకృతికంటే వేరుగానున్న దేవుడు జ్ఞానము, జ్ఞాన గమ్యమైన పరమాత్మ సర్వజీవరాశుల హృదయములో (బ్రహ్మనాడిలో) నివాసమైయున్నాడు.

## 148. సప్తాకాశాలను ఒక దానిపై ఒకటి పేర్చాడు. సూర్యచంద్రుల కాంతివంతం

10-5 : సూర్యున్ని ప్రకాశమానముగానూ, చంద్రున్ని కాంతివంతముగానూ చేసిన వాడు దేవుడే, మీరు సంవత్సరముల సంఖ్యములను, లెక్కలను తెలుసుకోవడానికి చంద్రుని దశలను కూడి ఆయనే నిర్ధారించాడు. దేవుడు వీటిని సత్యబద్ధముగా తప్ప నిరర్థకముగా తయారు చేయలేదు. తెలుసుకోగలవారి కొరకు దేవుడు ఈ సూచనలను విడమరచి చెప్పుచున్నాడు.

71-15 : దేవుడు సప్తాకాశాలను ఎలా ఒకదానిపై ఒకటి సృష్టించాడో మీరు చూడడము లేదా?

71-16 : మరి వాటిలో చంద్రున్ని కాంతివంతంగా చేశాడు సూర్యున్ని దేదీప్య మానంగా చేశాడు.

## 149. సైతానును నియమిస్తాము వాడే సన్మార్గమునకు పోకుండా అడ్డుకుంటాడు

43-36 : కరుణామయుడైన దేవుని స్మరణపట్ల గ్రుడ్డిగా వ్యవహరించే వ్యక్తి పై మేము సైతానును నియమిస్తాము. ఇకవాడే అతనికి సహవాసిగా ఉంటాడు.

43-37 : ఆ సైతాను వాడు సన్మార్గమున పోకుండా అడ్డుకుంటాడు మరి వారేమో మేము సన్మార్గము పైనే ఉన్నామని భ్రమపడుచు ఉంటారు.

## 150. ఆహారములో ధర్మసమ్మతము, పవిత్రము, అపవిత్రము, నిషేధాలా?

2-168 : ప్రజలారా! భూమిలో ధర్మసమ్మతమైన, పవిత్రమైన వస్తువులను (పదార్థములను) అన్నీటినీ తినండి కానీ సైతాన్ అడుగు జాడలలో మాత్రము నడవకండి. సైతాను మీకు బహిరంగ శత్రువు.

2-173 : అల్లాహ్ మీ కొరకు నిషేధించినవి ఇవే. చచ్చిన జంతువుల రక్తము, పంది మాంసము, ఇంకా ఇతర దేవతలకు నైవేద్యము పెట్టిన ప్రసాదములు. అయితే ఉద్దేశపూర్వముగా కాకుండా, హద్దులను అతిక్రమించకుండా గత్యంతరము లేని స్థితిలో తింటే పాపము రాదు. నిస్సందేహముగా దేవుడు క్షమించేవాడు, దయ చూపేవాడు.

**10-59 :** దేవుడు మీ కోసము ఆహారమును అవతరింపజేయగా! దానిలో కొంత భాగాన్ని మీరు మీ కోసము నిషేధించుకొని మరికొంత భాగాన్ని ధర్మసమ్మతము చేసుకున్నారే దీనికి మీ సమాధానము ఏమిటీ? అని వారిని అడుగు. ఏమిటీ ఈవిధముగా దేవుడు మీకు ఆదేశించాడా లేక మీరే దేవునికి అబద్ధాలను అంటగట్టుచున్నారా? వారిని అడుగు.

### 151. ఏ ప్రవక్తనైనా తన జాతి భాషలో మాట్లాడే వానిగా పంపుతాము

**81-27 :** ఇది సమస్త లోకవాసుల కొరకు హితోపదేశము.

**14-4 :** మేము ఏ ప్రవక్తను పంపినా అతను విషయమును స్పష్టముగా విడమరచి చెప్పడానికి వీలుగా తన జాతిభాషలో మాట్లాడే వానిగా చేసి పంపాము. ఆ పైన అల్లాహ్ తాను కోరిన వారిని అపమార్గము పట్టిస్తాడు తాను కోరిన వారికి సన్మార్గమును చూపిస్తాడు. ఆయన సర్వాధిక్యుడు. వివేకవంతుడు.

### 152. భూమ్యాకాశాలలోనికి ఎక్కేది, దిగేది ఆయనకు తెలుసు

**34-2 :** భూమిలోనికి వెళ్లేది, దాని నుండి వెలువడేది, ఆకాశము నుండి దిగేది, అందులోనికి (ఆకాశములోనికి) ఎక్కిపోయేది అంతా ఆయనకు తెలుసు. ఆయన అపార కరుణ ప్రదాత, క్షమాశీలుడు.

### 153. ఆయన మీలోనుండే మీ భార్యలను పుట్టిస్తున్నాడు

**30-20 :** ఆయన సూచనలలో ఒకటేమంటే ఆయన మిమ్ములను మట్టితో పుట్టించాడు. ఆ తర్వాత మీరు మానవులుగా మారి వ్యాపిస్తున్నారు.

**30-21 :** మరి ఆయన సూచనలలో ఒకటేమంటే ఆయన మీ కోసం స్వయముగా మీలో నుంచే భార్యలను సృష్టించాడు మీరు వారి వద్ద ప్రశాంతత పొందడానికి ఆయన మీ మధ్య ప్రేమను, దయా భావమునూ పొందుపరిచాడు నిశ్చయముగా ఆలోచించే వారికోసం ఇందులో ఎన్నో సూచనలు ఉన్నాయి.

### 154. మెరుపు ద్వారా భయపెడతాడు. మృత భూమికి జీవము పోస్తాడు

**30-24 :** ఇంకా ఆయన సూచనలలో ఇంకొకటేమిటంటే ఆయన మిమ్ములను భయపెట్టడానికి ఆశపెట్టడానికి మెరుపును చూపిస్తున్నాడు. ఆకాశము నుండి

వర్షము కురిపిస్తున్నాడు మరి దాని ద్వారా మృత భూమికి జీవం పోస్తున్నాడు ఇందులో కూడా బుద్ధిగల జీవాల కోసం ఎన్నో నిదర్శనాలున్నాయి.

### 155. మేము ప్రాణనాళము కంటే దగ్గరగా ఉన్నాము

**50-16 :** మేము మనిషిని సృష్టించాము. అతని మదిలో మెదిలే ఆలోచనలు సైతం మాకు తెలుసు. మేము అతని ప్రాణ నాళముకంటే కూడా అతనికి చేరువలో ఉన్నాము.

**50-17 :** తీసుకోవలసిన ఇద్దరూ తీసుకోవడానికి వారిలో ఒకరు కుడిప్రక్క మరొకరు ఎడమ ప్రక్కఉంటారు.

### 156. మానవుల ఉపాధి నిమిత్తము మృతప్రదేశానికి జీవం పోశాము

**50-11 :** దాసుల (మానవుల) ఉపాధి నిమిత్తము వీటిని ఉత్పత్తి చేశాము. మేము నిర్జీవముగాయున్న ప్రదేశానికి జీవం పోశాము, అదేవిధముగా సమాధుల నుండి జీవరాసులు బయటికి రావలసి యున్నది.

### 157. ఒక ప్రాణి (వ్యక్తి) రక్షణ-సర్వ ప్రాణి (సమాజ) రక్షణ. ఒక ప్రాణి (వ్యక్తి) హత్య - సర్వ ప్రాణి (సమాజ) హత్య

**5-32 :** ఒక వ్యక్తి హత్యకు బదులుగా లేదా భూమిలో కల్లోలము వ్యాపింపజేసి నందుకు బదులుగానీ కాకుండా ఎవడైనా ఒక వ్యక్తిని చంపితే సర్వమానవ జాతిని చంపినట్లేయగును, ఎవడైనా ఒక మనిషి ప్రాణాన్ని కాపాడితే అతడు సర్వమానవ జాతి ప్రాణాలను కాపాడినట్లేయగును. ఈ విషయమును మా ప్రవక్తలు తెలియజేస్తారు, అయిన అక్రమాలు చేస్తూ ఇతరులను చంపువారున్నారు.

### 158. కపటులను, ముష్రిక్కులను మట్టుపెట్టండి

**9-5 :** నిషిద్ధ మాసాలు గడిచిపోయిన తర్వాత చెడు మార్గమున పోవువారిని ముష్రిక్కులను (కపటులను) మాట తప్పిన వారిని ఎక్కడ దొరికితే అక్కడ చంపండి. మరియు వారిని పట్టుకోండి ఇంకా వారిని చుట్టుముట్టండి మరియు ప్రతి మాటు వద్ద వారికి పొంచి ఉండండి అయితే వారు పశ్చాత్తాపపడి నమాజు స్థాపించి జకాతు ఇస్తే వారిని వారి మానాన వదిలి పెట్టండి. నిశ్చయముగా అల్లాహ్ క్షమాశీలుడు,కరుణించేవాడు.

## 159. శరణు కోరినవారికి ఆశ్రయము ఇవ్వు

9-6 : ఒకవేళ ముష్రిక్కులలో ఏ వ్యక్తి అయినా నీ శరణు కోరితే, అతను దైవ జ్ఞానమును వినేంతవరకు అతనికి నీవు ఆశ్రయము ఇవ్వు. ఆ తరువాత అతనిని అతని సురక్షిత స్థానానికి చేర్చు. వారు జ్ఞానమును తెలియని వారగుట చేత వారి పట్ల నీవు ఈ విధముగా వ్యవహరించు.

## 160. నచ్చినా, నచ్చక పోయినా యుద్ధం మీకు విధి చేయబడినది

2-216 : మీకు నచ్చనిదైనా, అసహ్యకరమైనది అయినా యుద్ధము చేయడము మీకు విధిగా నిర్ణించబడినది. మీకు నచ్చని విషయమే మీకు మేలైనది కావచ్చు మరియు మీకు నచ్చే విషయమే మీకు హానికరమైనది కావచ్చు, కానీ అల్లాహ్‌కు అంతా తెలుసు మీకు ఏమీ తెలియదు.

## 161. దేవుని మార్గములో దేవునికంటే ప్రియమైనవి లేవు

9-24 : మీ తండ్రి, తాతలు, మీ కుమారులు, మీ సోదరులు, మీ స్నేహితులు, మీ బంధువులు, మీరు సంపాదించిన ఆస్తిపాస్తులు, మీ వ్యాపారాలు, మీ ప్రీతికరమైన భవనములు అల్లాహ్ కంటే అల్లాహ్ మార్గములో పోరాటము కంటే మీకు ఎక్కువ ప్రియమైనవి అయితే అల్లాహ్ మీకు సన్మార్గమును చూపడు.

3-140 : ఒకవేళ ఇప్పుడు మీరు గాయపడితే వాస్తవానికి ఆ జాతివారు (మీ విరోధులు) కూడా అదే విధముగా గాయపడ్డారు. మేము ఇలాంటి దినాలను ప్రజల మధ్య త్రిప్పుచూ ఉంటాము మరియు అల్లాహ్ మీలో నిజమైన విశ్వాసులెవరో చూడడానికి మరియు సత్యస్థాపనకు తమ ప్రాణాలను త్యాగము చేయగల వారిని ఎన్నుకోడానికి ఇలా చేస్తూ ఉంటాడు వాస్తవానికి అల్లాహ్ దుర్మార్గులను ప్రేమించడు.

## 162. ధర్మ యుద్ధం - ప్రజ్ఞావచనముల పరీక్ష

47-31 : నిశ్చయముగా మీలో ధర్మయుద్ధము చేసేవారెవరో మరియు సహనము వహించే వారెవరో చూచేవరకు మేము మిమ్ములను తప్పక పరీక్షిస్తాము మరియు మేము మీ ప్రజ్ఞావచనాలను కూడా పరీక్షిస్తాము.

2-33 : నిశ్చయముగా నేను మాత్రమే భూమ్యాకాశముల అగోచర విషయములను ఎరుగుదునని మీతో చెప్పలేదా? మరియు మీరు ఏది బహిర్గతము చేస్తారో మరియు ఏది దాస్తారో కూడా నాకు బాగా తెలుసు.

2-159 : నిశ్చయముగా చెప్పుచున్నాము ఎవరైతే మేము అవతరింపజేసిన స్పష్టమైన బోధనలను మార్గదర్శకత్వాలను ప్రజల కొరకు దివ్య గ్రంథములో స్పష్ట పరచిన పిదప కూడా దాచుతారో వారిని అల్లాహ్ తప్పక శిక్షిస్తాడు,శపిస్తాడు ,బహిష్కరిస్తాడు మరియు శపించగలవారు కూడా వారిని శపిస్తారు.

## 163. పరీక్ష నిమిత్తమే చావు, బ్రతుకులను సృష్టించాడు

67-2 : మీలో మంచిపనులు చేసేవారెవరో పరీక్షించే నిమిత్తము ఆయన చావు బ్రతుకులను సృష్టించాడు ఆయన శక్తిశాలి, క్షమాశీలి.

## 164. దేవతలు స్త్రీలే, వారిని ఆశ్రయిస్తే సైతానునే ఆశ్రయించినట్లు

4-117 : వారు దేవుణ్ణి వదిలి స్త్రీలను మొర పెట్టుకుంటున్నారు. వాస్తవానికి వారసలు పొగరుబోతు సైతానును ఆశ్రయించి ఉన్నారు.

## 165. ఈసా (ఏసు)ను చంపలేదు, శిలువ పైకి ఎక్కించనూ లేదు

4-157 : మర్యం కుమారుడైన దైవప్రవక్త ఈసాను మేము హతమార్చాము అనడము వలన, వారు ఆయన శిక్షను చూచారు. నిజానికి వారు ఆయనను చంపనూ లేదు, శిలువ పైకి ఎక్కించనూ లేదు. నిజము ఏమిటంటే వారికొరకు ఆయనను పోలిన వ్యక్తి రూపొందించబడ్డాడు. ఈసా విషయములో విభేదించే వారు ఆయన వ్యవహారములో సందేహమునకు గురి అయ్యారు. అంచనాలను అనుసరించడము తప్ప వారికి ఈ విషయమై ఖచ్చితముగా ఏమి తెలియదు. అసలు వారు ఆయనను చంపలేదు.

4-158 : పైగా దేవుడు తనవైపు ఆయనను ఎత్తుకున్నాడు దేవుడు సర్వాధిక్యుడు, మహావివేకి.

4-171 : మీరు ధర్మము విషయములో అతిశయిల్లకండి, సత్యము తప్ప అల్లాహ్‌కు మరోమాట అయిన అసత్యమును ఆపాదించకండి.మర్యమ్ కుమారుడైన ఈసా

కేవలము దైవప్రవక్త అంతేగాక ఆయన సాధారణ ప్రవక్త కాదు. దేవుని ఆజ్ఞతో దైవ ఆదేశము ద్వారా పుట్టించబడిన ఆత్మ. ఆ ఆత్మను మరియమ్ వైపునకు మళ్లించి ప్రయోగించాడు. ఇంకా ఆయన దేవుని దగ్గర నుండి వచ్చిన ఆత్మ మాత్రమే కావున మీరు దేవున్ని, ఆయన పంపిన ప్రవక్తలను అందరినీ విశ్వసించండి. దేవుడు ముగ్గురు అనకండి, దేవుడు ఒక్కడే ముగ్గురు కాదు (త్రిత్వము వాదనను మానండి) ఇందులోనే మీకు మేలుంది. ఆరాధ్యుడగు దేవుడు (అల్లాహ్) ఒక్కడు మాత్రమే ఆయనకు కుమారుడున్నాడను విషయానికి దేవుడు అతీతుడు, పరిశుద్ధుడు. ఆకాశములోను, భూమిలోనూ ఉన్నదంతా ఆయనకు చెందినదే కార్యనిర్వాహకకారిగా దేవుడు ఒక్కడే చాలు.

## 166. మూసా అంటే ఎవరు ? తౌరాత్ అంటే ఏది ? అక్షయ ఆహారం అంటే ఏది?

<u>5-68 :</u> ఓ గ్రంథవహులారా! మీరు తౌరాత్‌ను, ఇంజీల్‌ను (భగవద్గీతను, బైబిలును) మీ ప్రభువు తరపున మీ వద్దకు పంపబడిన దానినీ (ఖుర్‌ఆన్ గ్రంథమును) మీ జీవితాలలో నెలకొల్పనంత వరకు మీరు ఏ ధర్మము పైనా లేనట్లే. నీ ప్రభువు తరపున వచ్చిన ఖుర్‌ఆన్‌ను చూచి వారిలోని అనేకులకు గర్వము, తిరస్కారవైఖరి మరింత అధికమైనది అయితే నీవు ఈ తిరస్కారులను లెక్కచేయకు.

<u>15-29 :</u>- నేను అతన్ని పూర్తిగా తయారు చేసి అతనిలో నా ఆత్మను ఊదినప్పుడు మీరంతా అతని ముందు సాష్టాంగపడండి.

<u>6-91 :</u> అల్లాహ్ **"ఏ మానవ మాత్రునిపైనా ఎలాంటి జ్ఞానవిషయాన్ని అవతరింప చేయలేదు."** అని పలికినప్పుడు ఈ అవిశ్వాస జనులు దేవున్ని అర్థం చేసుకోవలసిన విధంగా అర్థం చేసుకోలేదు. వారిని అడుగు మరి మూస తెచ్చిన (ఆ తౌరాత్) గ్రంథాన్ని ఎవరు అవతరింపజేసినట్లు? ఆ గ్రంథము ఒక జ్యోతి మానవుల కొరకు మార్గదర్శకత్వం మీరు దాన్ని వేరు వేరు కాగితములుగా (వేరు వేరు గ్రంథములుగా) విభజించి చూపుతున్నారు. ఎన్నో విషయాలను దాచేస్తున్నారు మీకుగాని, మీ పెద్దలకుగానీ తెలియని ఎన్నో విషయములు ఇందుమూలముగా మీకు నేర్పబడ్డాయి.

దాన్ని (తౌరాత్‌ను) అవతరింపజేసినవాడు అల్లాహ్‌యే అని చెప్పు. ఆ తరువాత వాళ్లను వారి వ్యర్థ విషయాలలోనే ఆడుకోనివ్వు.

**యోహాను సువార్త 6వ అధ్యాయము 25,26,27,28,32 వచనములు:**

6-25 : బోధకుడా! నీవు ఎప్పుడు ఇక్కడికి వచ్చితివి అని అడుగగా (యేసు ఇలా అన్నాడు.)

6-26 : మీరు సూచనలను చూచుట వలన కాదు గానీ రొట్టెలు భుజించి తృప్తి పొందుట వలననే నన్ను వెదుకుచున్నారని నిశ్చయముగా చెప్పుచున్నాను.

6-27 : క్షయమైన ఆహారము కొరకు కష్టపడకండి కాని నిత్యజీవము కలుగజేయు అక్షయమైన ఆహారము కొరకే కష్టపడండి. మనుష్యకుమారుడు దానిని మీకిచ్చును.

6-28 : అందుకే తండ్రి అయిన దేవుడు ఆయనకు ముద్ర వేసియున్నాడని చెప్పెను.

6-32 : పరలోకము నుండి వచ్చు ఆహారము మోషే మీకివ్వలేదు. నా తండ్రియే పరలోకము నుండి వచ్చు నిజమైన ఆహారమును మీకు అనుగ్రహించుచున్నాడు.

**ఒక విషయమును సమర్థించుటకు శాస్త్రము ఎంత అవసరమో, అట్లే ఒక విషయమును ఖండించుటకు శాస్త్రము అంతే అవసరమగును.**

**అసత్యమును వేయిమంది చెప్పినా అది సత్యము కాదు,**
**సత్యమును వేయిమంది కాదనినా అది అసత్యము కాదు.**